WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 09 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 67
పేజీలు: 08 | వెల: రూ.2:00



## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బీజేపీతో ములాఖత్
రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

గాంధీనగర్,మార్చి8(సాక్ష్యం): గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ.

మిగతా 2 లో..



## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం
కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి రఘునందన్ సవాల్

హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం

మిగతా 2 లో..





# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

## మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

## ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది

- అన్నగా మాటిస్తున్నా.. కోటీశ్వరులను చేస్తా
- మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళా వర్సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి
- మహిళాశక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి
- చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన
- ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం రేవంత్
- ్ౕవయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు
- 15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం
- ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. ‘ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం.

మిగతా 2 లో..

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

- అఖిలపక్ష భేటీలో డిప్యూటీ సీఎం భట్టి పిలుపు
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చ
- ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు
- మొత్తం 28 అంశాలపై చర్చించి.. ప్రతిపాదనలు
- కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం
- అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా
- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం
- మీ ఆహ్వానాన్ని మన్నించడలేక పోతున్నాం
- ముందస్తు కార్యక్రమాలతో అఖిలిపక్షానికి రాలేం
- డిప్యూటి సిఎం భట్టికి కిషన్‌రెడ్డి లేఖ



హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు

మిగతా 2 లో..

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తిచేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ‘కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు.

మిగతా 3 లో..

## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎస్ఆర్ఎస్పీ కాలువలో పడ్డ కారు
- ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి
- బతికి బయటపడ్డ భార్య



వరంగల్,మార్చి8(సాక్ష్యం): జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు.

మిగతా 3 లో..

## మహిళా సాధికారత ఒక్క మోదీతోనే సాధ్యం

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): మహిళా సాధికారత ఒక్క ప్రధాన మంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 3 లో..

## కుటుంబ వ్యవస్థను నడిపించడంలో మహిళ పాత్ర కీలకం

- మహిళా లోకానికి కేసీఆర్ శుభాకాంక్షలు
- రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు
- మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): కుటుంబ వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర ఎంతోకీలకమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తిని కొనియాడారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతికోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేయాశయని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యతనిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వారిని మరింత

మిగతా 3 లో..

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

- సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్
- రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో

మిగతా 3 లో..

## కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎంపీ రాష్ట్ర మంత్రులు



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : దక్షిణ భారతదేశానికి ముఖ్య కూడలిగా ఉన్న కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలనిహావరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కోరారు. తెలంగాణ పర్యటన నేపథ్యంలో శనివారం శంషాబాద్ విమానాశ్రయానికిహాచేరుకున్న కేంద్రమంత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిహా కొండా సురేఖహా ధనసరి అనసూయ సీతక్కలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనే జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. మొదటిపేజీ తరువాయి.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళా వర్శిటీలో పలు నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్శిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ యూనివర్శిటీ అంతర్జాతీయ యూనివర్శిటీలతో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన ప్రతి ఆడబిడ్డ ప్రపంచ స్థాయిలో రాణించాలన్నారు. రెండున్నరేళ్లలో వర్శిటీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. వర్శిటీ నిర్మాణానికి నిధుల ఢోకా ఉండదన్నారు రేవంత్ . అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తారని అన్నారు రేవంత్. రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు సీఎం రేవంత్. మహిళలకు ఏ పాత్ర ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తారని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మహిళలకు బస్సుల్లో ఫ్రీ జర్నీ అవకాశం కల్పించామన్నారు. అదానీ అంబానీలతో పోటీపడేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి. . మహిళా రిజర్వేషన్ కోసం సోనియా గాంధీ కృషి చేశారని సీఎం తెలిపారు. రాజకీయాల్లో మహిళలు కూడా రావాలని చెప్పారు. మహిళలకు ఐఏఎస్ ఐనా.. మంత్రులు ఐనా అవకాశం వచ్చిన వాళ్ళు చిత్తశు



ద్ధి నిరూపించుకుని నిలబడుతున్నారన్నారు. మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు అనాపైస లేకుండా గుడికి పోయినా ఖర్చు లేకుండా చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ లకు ఉచిత విద్యుత్తు, మహిళలకు పాఠశాల నిర్వహణ బాధ్యత ఇచ్చామన్నారు. మహిళలకు 10 ఎలక్ట్రిక్ బస్సులు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు వీటన్నింటితో పాటు చదువు చాలా ముఖ్యమని బాగా చదువుకొని యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 15యేళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే..రాష్ట్ర ఆర్థికాభివృద్ధి..ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. 1000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించామన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ. 15000 వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణబీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే.. కొంతమంది ఓర్వలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు పథకాన్ని అమలు చేస్తున్నానన్న సీఎం రేవంత్ రెడ్డి.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. హైదరాబాద్ కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ వర్శిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప కీర్తి అని అన్నారు. చాకలి ఐలమ్మ

## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను




గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

మొదటిపేజీ తరువాయి..

నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం, రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సెన్సెస్ తీసుకొని డీలిమిటేషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి? ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు. స్టాలిన్ ను , అయన కొడుకుని కనమనండి పిల్లల్ని ముందు..' అని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

## పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం

జగిత్యాల,మార్చి8(సాక్ష్యం):
పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పచ్చని పందిరిలో అంగరంగ వైభవంగా జరగాల్సి పెళ్లి.. వరుడి ఆత్మహత్యతో బంధువుల రోదనలతో మునిగిపోయింది. అప్పటి వరకు ఆనందంగా గడిపిన ఆ కుటుంబం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. వెల్లుల్ల గ్రామానికి చెందిన కిరణ్‌కు వారం క్రితమే నిశ్చితార్థం జరిగింది. ఆదివారం ఉదయం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. రెండు మూడు రోజుల క్రితమే కిరణ్ ఫోటో షూట్‌కు కూడా వెళ్లాడు. అంతాబాగానే ఉందనుకున్న సమయంలో మరో 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి తరపు, అబ్బాయి తరపు అంతా బాగానే ఉందని కుటుంబసభ్యులు చెబుతున్నారు.

## కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓ ఆర్ ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని




కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ విషయం పై వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రిహాబైపాస్ ను ఓ ఆర్ ఆర్ చుట్టూ అలైన్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. వరంగల్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధుల టీం వర్క్ తోనే సాధ్యమవుతుందని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ అప్ గ్రేడ్ పైహొత్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని మరోసారి కలుస్తామని ఎంపీ తెలియజేసారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డిహా మహిళా మంత్రులను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యలను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్. మొదటిపేజీ తరువాయి.. వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష.పీఎస్‌డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్-ఏ, బీ, సీ కింద కేటాయింపు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్-మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్?పీవీల రుణ పునర్నిర్మాణం. వర్తించే ఇంటర్‌తోకి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కిందకి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన. ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన. ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, రాష్ట్రంలో రైల్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం. పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. అన్‌కవర్డ్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు తదితర నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరపున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదును పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు.

## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్

కాలిఫోర్నియా,మార్చి8(సాక్ష్యం): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఈసబీపూ)పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## చైనా, పాక్‌ల మధ్య కుట్రపూరిత బంధం

### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి8(సాక్ష్యం): చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాల న్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. 'వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

## ట్రోల్ రాయుళ్ల తోలుతీస్తాం

- చేతిలో ఫోనుంది కదాని హద్దు మీరొద్దు
- మహిళా కమిషన్ సీరియస్ వార్నింగ్
- తనపై దుష్ప్రచారంపై కమిషన్‌కు సింగర్ కల్పన ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి8(సాక్ష్యం): ట్రోల్ రాయుళ్ళకు మహిళా కమిషన్ సిరియస్ వార్నింగ్ ఇచ్చింది.. చేతి లో ఫోన్ ఉందని ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెట్టితే కఠిన చర్యలు ఉంటాయని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. 'మహిళను వెన్నంటూ ప్రోత్సాహించాలి.. తప్పా..తప్పు గా వ్యవహరించవద్దు.. మీ ఇంట్లో ఆడవారిలానే.. బయట మహిళను గౌరవించండి.. సోషల్ మీడియాలో మహిళపై అసభ్యకర పోస్ట్ లపై ఫోకస్ పెట్టాము.. నేను ఛార్జ్ తీసుకున్న వారనికే కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చాము.. కానీ వాటిని పాటించడం లేదు.. మహిళలపై ట్రోలింగ్ చేస్తున్న సోషల్ మీడియా వారిపై చర్యలు తీసుకుంటాము.. మహిళ రక్షణ కోసం రానున్న రోజుల్లో పటిష్టమైన చట్టాలు రాబోతున్నాయి.. సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌లు.. శృతి మించితే చర్యలు తప్పవు.. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయట పడాలి..' అని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు.ర్యాంకుల వేటలో ప్రాణాలు తీసుకోవద్దని.. కుటుంబ సభ్యులు సహకరిస్తేనే మహిళలు మరింతగా రాణిస్తారని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. 'మహిళ కమిషన్ తరపున మహిళలను ఎలా గౌరవించాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు చేపడతాము.. హాస్టళ్లలో యువతుల ఆత్మహత్యలు, వసతులు, స్పై కెమెరాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాము.. మహిళ కమిషన్ మాత్రమే కాదు అందరూ హాస్టళ్ల వ్యవహారంలో బాధ్యతాయుతంగా ఉండాలి.. మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న ఏ సమయంలో నైనా కమిషన్ కు కాల్ చేస్తే స్పందిస్తాము.. ఈ ఏడు నెలల కాలంలో లివింగ్ రిలేషన్ సంబంధించిన కేసులు ఎక్కువగా కమిషన్ దృష్టికి వస్తున్నాయి.. డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు ఎక్కువ వస్తున్నాయి..' అని ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద తెలిపారు. ఇదిలావుంటే మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదను సింగర్ కల్పన కలిసారు.. తాను నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేసుకున్నానంటూ.. కొన్ని యూట్యూబ్ ఛానల్‌లు తన ప్రైవేట్ వీడియోలతో ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదు చేసారు. వారిపై చర్యలు తీసుకోవాలని కల్పన డిమాండ్ చేసారు. అధిక మోతాదులో నిద్ర మాత్రలు వేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిన గాయని కల్పన కోలుకున్న విషయం తెలిసిందే. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని దాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఒత్తిడి కారణంగా నిద్ర పట్టలేదని అందుకే టా÷-లబెట్స్ వేసుకున్నట్లు తెలిపింది. 'మీడియాలో మా కుటుంబంపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. దాని గురించి అందరికీ వివరణ ఇవ్వాలనుకుంటున్నా. నేను నా భర్త, కుమార్తె సంతోషంగా జీవిస్తున్నాం. నేను 45 సంవత్సరాల వయసులో పీహెచ్‌డీ, ఎల్‌ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. ఆయనతో నాకు ఎలాంటి మనస్పర్థలు లేవు. మా కుటుంబం చాలా అన్యోన్యం గా ఉంది. వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. దానికోసం చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ లో టా÷-లబెట్స్ ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువల్లే స్పృహ తప్పి పడిపోయాను. నా భర్త సరైన సమయంలో స్పందించడం, కాలనీవాసుల, పోలీసుల సహాయం వల్ల నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మిమ్మల్ని అలరిస్తాను. ఆయన సహకారం వల్లే నచ్చిన రంగాల్లో రాణిస్తున్నాను. నా జీవితానికి బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి వాకబు చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ వీడియో విడుదల చేసింది.

## వాతావరణంలో భిన్నమార్పులు

యాదాద్రి భువనగిరి,మార్చి8(సాక్ష్యం): యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట-ఖమ్మం రహదారి, హైదరాబాద్-ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు




మొదటిపేజీ తరువాయి..

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదరాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు.




ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే ఆప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## కుటుంబ వ్యవస్థను నడిపించడంలో మహిళ పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి..

శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పింఛన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడేమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్ధరిస్తం అన్నరు. పథకమే లేదు. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆలోచనే లేదు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

మొదటిపేజీ తరువాయి..

రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.




## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

### మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి8(సాక్ష్యం): మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి.

## మహిళా సాధికారత ఒక్క మోదీతోనే సాధ్యం


మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు శక్తి స్వరూపాలని అభివర్ణించారు. స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా అని ప్రశ్నించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500లు హామీ ఏమైందని రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయని బండి సంజయ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైందన్నారు. తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు అని బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మహిళలను మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని హెచ్చరించారు. మహిళలు అంటే అమ్మవారి శక్తి స్వరూపాలు... సృష్టికి మూల కారకులు అని ప్రశంసలు కురిపించారు. కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సృష్టిలో ఏమీ ఆశించకుండా పిల్లల ఎదుగుదలకు జీవితాన్నే త్యాగం చేసేది తల్లి మాత్రమే అని చెప్పారు. అక్కా చెల్లెళ్ల రూపంలో, భార్యగా తోడునీడగా నిలిచేది స్త్రీ మూర్తులే అని చెప్పుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. 'మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను పొగిడి... ఆ తర్వాత వారిని విస్మరించే పార్టీ బీజేపీ కానే కాదు. స్త్రీలను లక్ష్మి, సరస్వతి, దుర్గామాతగా పూజించే పార్టీ బీజేపీ. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును ఈ దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన పార్టీ బీజేపీ. ఏ మహిళల చేతిలో డబ్బు ఉందో ఆ కుటుంబం, ఆ దేశం సురక్షితంగా, ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆచరిస్తున్నారు. మహిళకు ఆర్థిక మంత్రి పగ్గాలు అప్పగించడంతో పాటు కేంద్ర కేబినెట్‌లో, ప్రభుత్వ పదవుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించారు. దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇళ్లను కట్టించి మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇంటి తాళాలు అప్పగించడంతోపాటు మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించి మహిళలకు మోదీ అందజేయడానికి సిద్ధమయ్యారు. మహిళల పేరుతో ఎనిమిది కోట్ల కుటుంబాలకు నల్లా కనెక్షన్లు, ఇరవై ఐదు కోట్ల మంది స్త్రీలకు జన్ ధన్ బ్యాంక్ అకౌంట్లు, దాదాపు ఇరవై ఐదు కోట్ల మంది మహిళలకు 10 లక్షల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలిచ్చి నా అక్కా చెల్లెళ్లు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తూ మహిళా శక్తికి అసలైన నిర్వచనం చెబుతూ మహిళా సాధికారత అంటే ఏమిటో చేతల్లో చూపుతున్న మహనీయుడు మోదీ' అని బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. దేశంలోని 11 కోట్ల మందికి ఉజ్వల కనెక్షన్లు అందించి కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసి మోదీ మహిళల కంట కన్నీరు తుడిచారు. భేటీ బచావో.. భేటీ పడావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు.

## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్‌పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి



చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.



## నడుము నొప్పి ఉంటే

# కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?


*లక్షణాలేంటో మీకు తెలుసా? *మూత్రపిండాల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? *కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలుంటాయి?

**ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.**

**కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి:** మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్ఫేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

**కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే:**
నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలిన్నప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

**కడుపు నొప్పి**



మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

**మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట**

తరచుగా బాత్రూమ్‌కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

**మూత్రంలో రక్తం:** ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని మైక్రోస్కోపిక్ హెమటూరియా అంటారని చెబుతున్నారు.

**మూత్రంలో రక్తం**



**మూత్రం దుర్వాసన:** సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

**కొద్దిగా మూత్ర విసర్జన చేయడం:** ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్‌రూమ్‌కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

**మూత్ర పిండాలు**



**వికారం, వాంతులు:** మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్‌ఫెక్షన్‌కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.



# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?





- **ఇలా చేస్తే డేంజర్!**
- **రోజురోజుకూ పెరుగుతున్న డయాబెటిస్ బాధితుల సంఖ్య**
- **మద్యం విషయంలో నిపుణుల కీలక సూచనలు**

ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

# ఇవి పాటిస్తే సక్సెస్ మీదే

**ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు ప్రతి మహిళ జీవితం ఉరుకులు పరుగులే. పిల్లలు స్కూల్, భర్త ఆఫీస్ నుంచి ఇంటి పనులు వరకు. ఇంకా కొందరు వీటితోపాటు ఉద్యోగాలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల మధ్య వారి ఆరోగ్యం, లక్ష్యాలను పట్టించుకోరు.**

మరి ఇలా కాకుండా వారి కలలు నెరవేర్చుకోవాలన్నా, ఉన్నతి సాధించాలన్నా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండడం ఎంతో అవసరం ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సంపూర్ణ ఆరోగ్యంతోనే మనం అన్నింటా శక్తిమంతులవుతారు. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**సరైన పోషకాహారం తప్పనిసరి:** ఏ వయసులో ఉన్న మహిళలైనా సరే మంచి పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తాజా పండ్లు, కూరగాయలు, మాంసం, చేపలు, బీన్స్, పెరుగు, మొలకెత్తిన గింజలు వంటి ప్రొటీన్లు ఎక్కువగా లభించే పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. వీటివల్ల శరీరంలో ఎక్కువ మొత్తంలో శక్తి ఉత్పత్తవుతుందని తెలిపారు. దీని వల్ల బరువు అదుపులో ఉండి చురుగ్గా ఉండడంతో పాటు ఏ పనైనా శ్రద్ధగా చేసుకోగలుగుతారని వివరిస్తున్నారు

**పోషకాహారం**

ముఖ్యంగా మహిళలు నెలసరి సమయంలో కూడా ఎక్కువ శక్తి కోల్పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమయంలో ఐరన్ ఎక్కువగా లభించే మొలకెత్తిన గింజలు, బాదం, రెడ్ మీట్ వంటివి తీసుకోవడం వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంటుందని వెల్లడిస్తున్నారు.
ఇక గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత మొదలైన సందర్భాల్లో కూడా ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. అయితే, ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శక్తిమంతంగా ఉండడానికి డాక్టర్ సలహాతో మంచి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంటున్నారు.

**గర్భిణీ**

మహిళలు పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో.. దాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ వంటివి రోజూ ఇష్టం వచ్చినట్లుగా ఎప్పుడు పడితే అప్పుడు చేయకుండా.. వాటికంటూ ఒక కచ్చితమైన సమయం నిర్దేశించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ఒకేసారి ఎక్కువ తినకుండా కొద్ది మొత్తంలో ఎక్కువసార్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. ముఖ్యంగా బయట దొరికే స్నాక్స్, జంక్‌ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిదని సలహా ఇస్తున్నారు. వీటన్నిటినీ క్రమం తప్పకుండా పాటిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం.. శరీరానికి శక్తీ లభిస్తాయని వివరిస్తున్నారు.

**వ్యాయామం మానద్దు**

శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావడానికి వ్యాయామం ఎంతగానో సహకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్, పోషకాలు బాగా సరఫరా అవుతాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుందని అంటున్నారు. అలాగే కండరాలు దృఢంగా తయారవడంతో పాటు శరీరానికి శక్తి అందుతుందని వివరిస్తున్నారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని అదనపు క్యాలరీలు కరిగి బరువును కూడా అదుపులో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు.

**ధ్యానం**

వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు అంటున్నారు. వ్యాయామం చేసే క్రమంలో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుందని.. తద్వారా గుండె సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్నప్పుడు ఓ అరగంట వ్యాయామం చేయడం వల్ల మెదడులో విడుదలయ్యే కొన్ని రకాల రసాయనాల వల్ల మనసు రిలాక్సవుతుందని చెబుతున్నారు. దీంతో పాటు శరీరంలో కొత్త శక్తి ఉత్పత్తి అవుతుందని వెల్లడిస్తున్నారు. కాబట్టి రోజూ ఎదురయ్యే ఒత్తిడి నుంచి విముక్తి పొందాలంటే కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని రోజువారీ పనుల్లో భాగం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగే వ్యాయామం చేయడం వల్ల శరీరం అలసిపోయినట్లై నిద్ర కూడా సుఖంగా, ప్రశాంతంగా పడుతుందని అంటున్నారు.

**వైద్య పరీక్షలు మరవద్దు!**

ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే చాలామంది ఆడవాళ్లు ఒంట్లో బాగానే ఉంది కదాని.. ఇప్పుడు వైద్య పరీక్షలెందుకు అని అనుకుంటారు. కానీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా తప్పనిసరిగా చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో వచ్చే రకరకాల ఆరోగ్య సమస్యల గురించి అవగాహన పెంచుకుని అవి రాకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని చెబుతున్నారు.
ముఖ్యంగా బీపీ, మధుమేహం వంటివి యవ్వనంలో ఉన్నప్పుడు రాకపోయినా వయసు పెరిగే కొద్దీ వస్తుంటాయి. కాబట్టి ముందు నుంచీ వీటిపై అవగాహన పెంచుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యం గురించి చింతించాల్సిన అవసరం ఉండకపోవచ్చని అంటున్నారు.
వీటితో పాటు సంవత్సరానికోసారి దంత పరీక్షలు, దంతాలను శుభ్రం చేయించుకోవడం, రెండేళ్లకోసారి కంటి పరీక్షలు, రోగనిరోధక శక్తి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఉపకరించే పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తపడడానికి మమోగ్రామ్; పెల్విక్ ఎగ్జామ్, పాప్‌స్మియర్; ఎముకలకు సంబంధించిన పరీక్షలు మాత్రం నిర్ణీత సమయం ప్రకారం తప్పనిసరిగా చేయించుకోవాలని సూచిస్తున్నారు.

**ఆందోళన వద్దు:** జీవితంలో ఒత్తిళ్లు, సమస్యలు సాధారణంగా వస్తుంటాయి. వాటినే ఆలోచిస్తూ ఆందోళన చెందడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే అనవసరమైన వాటికి ఆందోళన చెందడం, మానసిక ఒత్తిడి, ఆదుర్ద పడవద్దని సూచిస్తున్నారు. వీటి వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి క్రమంగా క్షీణించి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి ఎప్పుడూ నవ్వుతూ, ఆనందంగా ఉండడం వల్ల ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చని సలహా ఇస్తున్నారు.
ఆనందంగా ఉండండి

**ఆధ్యాత్మిక చింతనతో:** ఆధ్యాత్మిక చింతన ద్వారా కూడా ప్రశాంతను పొంది తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు అంటున్నారు. దీని వల్ల మానసికంగానూ దృఢంగా ఉండచ్చని చెబుతున్నారు. ఇందుకోసం రోజూ రాత్రి పడుకోవడానికి ముందు ప్రశాంతమైన ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని కాసేపు ధ్యానం చేయాలని సూచిస్తున్నారు. వీటితో పాటు ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండడం, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం వల్ల అటు శారీరకంగా, ఇటు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండచ్చని సలహా ఇస్తున్నారు. ఈ సలహాలు పాటించడం వల్ల మహిళలు అనకున్న కలలు నెరవేర్చుకోవచ్చు!





# భార్యభర్తల మధ్య ఏజ్ గ్యాప్ ఎంత ఉండాలి?

* పెళ్లి ఎప్పుడు చేసుకోవాలి?
* భార్య కన్నా భర్త ఎక్కువ వయసై ఉండాలా?
* దీనిపై సైన్స్, సమాజం ఏమంటుందో తెలుసా?

ప్రేమకు ఎలాంటి అవదులు లేవని, వయసు కూడా అడ్డు కాదని అంటుంటారు చాలా మంది. కానీ అదే పెళ్లి విషయానికి వస్తే మాత్రం వయసు కీలక పాత్ర పోషిస్తుంది. భార్యభర్తల మధ్య ఏజ గ్యాప్ ఉండాలని చెబుతుంటారు. ముఖ్యంగా భార్య కంటే భర్త ఎక్కువ వయసు ఉండాలని నమ్ముతుంటారు. మరి నిజంగానే దంపతుల మధ్య వయసు తేడా తప్పకుండా ఉండాలా? పెళ్లి ఎప్పుడు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**సమాజం ఏమంటుంది?**

మన దేశంలో భార్యభర్తల మధ్య వయసు తేడా కనీసం 3-5 ఏళ్లు తప్పకుండా ఉండాలని భావిస్తుంటారు. ముఖ్యంగా కుటుంబం కుదుర్చిన పెళ్లిల్లో వయసును కచ్చితంగా చూస్తుంటారు. కానీ, చాలా ప్రేమ పెళ్లిల్లో మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. భర్త కంటే భార్య పెద్దగా ఉన్నా.. చాలా మంది వైవాహిక జీవితాన్ని గడిపేస్తున్నారు. ఉదాహరణకు బాలీవుడ్ నటులు షాహిద్ కపూర్, మోడల్ మిరా రాజ్‌పుత్ మధ్య సుమారు 15ఏళ్ల తేడా ఉంటుంది. మరో నటి ప్రియాంక చోప్రా, అమెరికన్ సింగర్ నికో జోన్స్ వయసు కూడా సుమారు 10 ఏళ్లు తేడా ఉంటుందని తెలిపారు. వీరందరూ సంప్రదాయ నిబంధనలను పాటించకపోయినా వివాహ జీవితాన్ని ఆనందంగా గడిపేస్తున్నారు.

**భార్యభర్తలు మరి సైన్స్ ఏం చెబుతోంది?**

మన సమాజంలో పెళ్లి విషయంలో అనేక నిబంధనలు పాటిస్తుంటారు. కానీ ఈ విషయంలో సైన్స్ మాత్రం ఇద్దరికీ మెచ్యూరిటీ వచ్చాకే పెళ్లి చేయాలని సూచిస్తోంది. బాలుర కంటే బాలికలు త్వరగా మెచ్యూరిటీ అవుతారని సైన్స్ చెబుతోంది. బాలికల్లో 7-13 ఏళ్ల మధ్య హార్మోన్ మార్పులు జరగగా, బాలల్లో 9-15ఏళ్ల మధ్య జరుగుతుందని అంటోంది. ఫలితంగా పురుషుల కంటే మహిళలు త్వరగా మానసికంగా వృద్ధి చెందుతారని వెల్లడిస్తోంది.
భార్యభర్తలు

**పెళ్లి చేసుకోవడానికి సరైన వయసు ఎంత?**

మన దేశంలో వివాహ లీగల్ ఏజ్ అమ్మాయిలకు 18 కాగా, అబ్బాయిలకు 21గా ఉంది. ఫలితంగా భార్యాభర్తల మధ్య కనీసం 3 ఏళ్ల వయసు తేడా కనిపిస్తుంది. ఈ వయసు దేశాల వారీగా మారుతూ ఉంటుంది. కానీ, సైన్స్ ఎక్కువగా శారీరక పరిపక్వత పైనే ఆధారపడుతుందని.. మానసికంగా కూడా మెచ్యూరిటీ సాధించాలని నిపుణులు అంటున్నారు. ఇద్దరిలోనూ శారీరక, మానసిక, భావోద్వేగ పరిపక్వత రావాలని.. అప్పుడే పెళ్లి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



**భార్యభర్తలు**

అయితే, వివాహ జీవితంలో విజయం సాధించాలంటే కేవలం వయసు మాత్రమే ముఖ్యం కాదని చెబుతున్నారు. ఇద్దరి మధ్య ప్రేమ, గౌరవం, అర్థం చేసుకునే తత్వం ఉండాలని సలహా ఇస్తున్నారు. దంపతుల మధ్య మూడేళ్లు లేదా 15 సంవత్సరాల తేడా ఉన్నా సరే.. ఇద్దరి మధ్య ఉన్న సంబంధమే కీలకమని అంటున్నారు. వీరిద్దరి వ్యవహార శైలి వల్ల వివాహ జీవితం ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు.

# పిల్లో టాక్ గురించి మీకు తెలుసా?

భార్యాభర్తల మధ్య ఎంత పారదర్శకత ఉంటే వారి అనుబంధం అంత దృఢమవుతుందని నిపుణులు అంటుంటారు. వారిద్దరి మధ్య జరిగే సంభాషణకూ ఇది వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే సాధారణ సమయాల్లో ఇద్దరూ ఎన్ని విషయాల గురించి మాట్లాడుకున్నా, మనసు విప్పి మాట్లాడుకునేది మాత్రం పడకగదిలోనే ఎక్కువంటున్నారు! ఇలా ఏకాంత సమయంలో ప్రేమగా ఒకరినొకరు హత్తుకొని ఒకరి కళ్లలోకి మరొకరు చూస్తూ రొమాంటిక్‌గా మాట్లాడుకోవడాన్నే పిల్లో టాక్ అని పిలుస్తారు. దీనివల్ల దాంపత్య బంధంలో అనేక ప్రయోజనాలు చేకూరతాయని రిలేషన్‌షిప్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రోజంతా ఎన్ని పనులతో బిజీగా ఉన్నా, ఎంత ఒత్తిడిని ఎదుర్కొన్నా.. రాత్రి పడకగదిలో దంపతుల మధ్య ఉండే అన్యోన్యత ఇలాంటి ప్రతికూలతలన్నింటినీ దూరం చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఇక ఈ సమయంలో ప్రేమగా, ఆప్యాయంగా ఇద్దరూ మాట్లాడుకునే మాటలు ఒకరిపై ఒకరికి నమ్మకాన్ని పెంచుతాయని తెలిపారు. పిల్లో టాక్‌గా పిలిచే ఈ రొమాంటిక్ సంభాషణ వల్ల భార్యభర్తలు తమ అనుబంధాన్ని నిత్యనూతనం చేసుకోవచ్చని చెబుతున్నారు.
పిల్లో టాక్
వారి మనసును చదివేయచ్చు!
పెళ్లై ఏళ్లు గడుస్తున్నా దంపతులిద్దరూ ఒకరి గురించి మరొకరు ఎన్ని విషయాలు తెలుసుకున్నా.. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు చాలానే ఉంటాయి. అది వారి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, ఫ్యాంటసీలు ఇలా ఏదైనా సరే.. సాధారణ సమయాల్లో వీటన్నింటి గురించి చర్చించేంత సమయం ఉండకపోవచ్చు! కానీ రాత్రుళ్లు పడకగదిలో భార్యాభర్తల మధ్య ఉండే ఆప్యాయత ఇలా వీటన్నింటి గురించి నిర్మొహమాటంగా బయటపెట్టే చనువును అందిస్తుందని నిపుణులు అంటున్నారు. ఇందుకు దగ్గరితనం వల్ల ఒకరిపై ఒకరికి ఏర్పడే నమ్మకమే కారణమని అంటున్నారు. ఇలా పడకగదిలో మనసు విప్పి మాట్లాడుకోవడం వల్ల భాగస్వామి మనసును చదివేయచ్చని వివరిస్తున్నారు. ఇలా వారి మనసులోని మాటను, కోరికను తెలుసుకొని వదిలేయకుండా.. దాన్ని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తే ఇద్దరూ మరింత దగ్గరవ్వచ్చని సూచిస్తున్నారు.
పిల్లో టాక్

**ఆ కోరికలూ పెరుగుతాయట!**

దంపతులకు రోజంతా ఆఫీస్, ఇంటి పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు పిల్లలు, ఇతర కుటుంబ బాధ్యతల్లో పడిపోయి నిర్లక్ష్యం చేస్తుంటాం. కాస్తంత సమయం దొరకడమే గగనమనుకునే ఇలాంటి బిజీ షెడ్యూల్ వల్ల తలెత్తే ఒత్తిడి, ఆందోళనలు చాలామంది దంపతులకి అనుభవం ఉంటుంది. ఇక వీటి వల్ల చాలామంది భార్యాభర్తలు లైంగిక జీవితానికి దూరమవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇలాంటి సమస్యలు పిల్లో టాక్ వల్ల దూరం అవుతాయని అంటున్నారు. ఇలా రాత్రుళ్లు పడకగదిలో భార్యాభర్తలిద్దరూ ఏకాంత సమయం గడపడం వల్ల ఇద్దరి శరీరాల్లో ఆక్సిటోసిన్ అనే లవ్ హార్మోన్ విడుదల అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా మానసిక సమస్యలు దూరమై ప్రశాంతత దరిచేరుతుందని అంటున్నారు. ఇది ఇద్దరిలో రొమాంటిక్ ఆలోచనల్ని ప్రేరేపిస్తుందని, తద్వారా శృంగార కోరికల్ని పెంచుకొని లైంగిక జీవితాన్ని సంతృప్తిగా ఆస్వాదించచ్చని వెల్లడిస్తున్నారు. అందుకే జంటలు రోజంతా ఎంత బిజీగా ఉన్నా, రాత్రుళ్లు మాత్రం కాసేపు మనసు విప్పి ఏకాంతంగా మాట్లాడుకోవడం మంచిదని సూచిస్తున్నారు.
ఏం చెప్పినా 'ఊ' అనాల్సిందే!
దంపతులు ఎంత స్నేహంగా, సన్నిహితంగా ఉంటే వారి అనుబంధం అంత అన్యోన్యంగా ముందుకు సాగుతుందని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ అవకాశం అందరికీ ఉండకపోవచ్చని తెలిపారు. కొన్ని జంటల్లో కొంతమంది భాగస్వాములు తమ భర్త/భార్యతో అన్ని విషయాల్ని స్వేచ్ఛగా చర్చించలేకపోవచ్చని.. పైగా తమ కోరికలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి పంచుకోవడానికీ ఆసక్తి చూపించరు. వారు ఒప్పుకుంటారో, లేదో, ఆ పని చేస్తారో, లేదోనన్న సందిగ్ధమే ఇందుకు కారణం అంటున్నారు! ఇలా అనుబంధంలో కాస్త ఎడం ఉన్న భార్యాభర్తలు పడకగదిలో ఏకాంతంగా సమయం గడపడం, మనసు విప్పి మాట్లాడుకోవడం వల్ల వారి మధ్య దూరం తగ్గి.. ఒకరినొకరు అర్థం చేసుకోవడం మొదలుపెడతారని నిపుణులు వివరిస్తున్నారు. ఫలితంగా అవతలి వ్యక్తి మనసులో ఉన్న కోరికేంటో తెలుసుకోవడానికి, దాన్ని నెరవేర్చడానికి ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. కాబట్టి ఇలా ప్రతి విషయానికీ నో అనే భాగస్వామితోనూ పిల్లో టాక్ వల్ల సరే అనిపించవచ్చని అంటున్నారు.
పిల్లో టాక్
వాటికి ఇది సమయం కాదు!
చాలామంది దంపతులు రోజంతా తీరిక లేకపోయినా.. రాత్రి పడుకునే ముందు మాత్రం కాసేపు కలిసి గడిపేలా ప్లాన్ చేసుకుంటారు. అయితే, కొంతమంది మాత్రం దొరక్క దొరక్క దొరికిన ఈ సమయాన్ని దుర్వినియోగం చేస్తుంటారు. ఆఫీస్ గొడవలు, పిల్లలకు సంబంధించిన సమస్యలు, ఎప్పుడో జరిగిన విషయాలు వంటి విషయాలను చర్చించుకుంటారు. నిజానికి దీనివల్ల ప్రశాంతంగా, అన్యోన్యంగా గడపాల్సిన సమయం కాస్తా వృథా అయిపోతుందని చెబుతున్నారు. ఇలాంటి విషయాల గురించి కలిసి ఇంటి పనులు చేసుకునేటప్పుడో, వ్యాయామం చేస్తున్నప్పుడో కూడా మాట్లాడుకోవచ్చని సూచిస్తున్నారు. కాబట్టి వీటికి బదులు తమ పెళ్లినాటి జ్ఞాపకాలు, హనీమూన్ మధురానుభూతులు, ఇచ్చిపుచ్చుకున్న కానుకలు, ఇద్దరి మధ్య జరిగిన మరిచిపోలేని సరదా సంఘటనలు వంటివన్నీ గుర్తుకు తెచ్చుకుంటే ఇద్దరి మధ్యా అనుబంధం మరింత దృఢమవుతుందని సలహా ఇస్తున్నారు.

# ఇలా పడుకుంటే భార్యభర్తలు హాయిగా నిద్రపోతారట!



**మనలో కొందరికి ఇలా పడుకోగానే అలా నిద్ర పట్టేస్తుంది. మరికొందరికెమో ఎంతసేపైనా సరే నిద్రపట్టక సతమతం అవుతుంటారు. కంటినిండా కునుకు ఉంటేనే మనిషి రోజంతా హుషారుగా ఉండొచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. అయితే, చాలా మంది ఆధునిక జీవనశైలితో నిద్రకు దూరం అవుతున్నారు. ఈ క్రమంలో అమెరికాలో కొన్ని జంటలు హాయిగా నిద్రపోవడం కోసం స్లీప్ డివోర్స్ అనే కొత్త పద్ధతిని పాటిస్తున్నారు. తాజాగా హిల్టన్ 2025 ట్రెండ్స్ రిపోర్ట్ ప్రకారం.. స్లీప్ డివోర్స్ తీసుకునే జంటల సంఖ్య పెరిగిపోతుందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే స్లీప్ డివోర్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

స్లీప్ డివోర్స్ అంటే ఏంటి?
స్లీప్ డివోర్స్ అంటే మంచి నిద్ర కోసం దంపతులిద్దరు వేర్వేరుగా నిద్రించడమని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతిలో జీవిత భాగస్వామి లేదా పిల్లల వల్ల నిద్రా భంగం వాటిల్లకుండా అనేక జంటలు మరో గదిలో విడిగా నిద్రపోతుంటారు. ఇలా చేయడం వల్ల రాత్రులు ప్రశాంతంగా నిద్రించడానికి, ఒకరికొకరు భంగం కలిగించకుండా ఉండటానికి ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నారు. ఇంకా దీని వల్ల శారీరక, మానసిక ప్రయోజనాలు ఉన్నాయని 2016లో చేపట్టిన జర్మన్ అధ్యయనంలో తేలింది.

**స్లీప్ డివోర్స్**

2023లో అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ సంస్థ 2,005 మందిపై ఆన్‌లైన్ సర్వేను చేపట్టింది. ఇందులో ప్రతి ముగ్గురు అమెరికన్ జంటల్లో ఒక జంట ఈ పద్ధతిని అనుసరిస్తున్నట్లు వెల్లడైంది. ఈ స్లీప్ డివోర్స్ పాటిస్తున్న వారిలో 43 శాతం మంది మిలినియల్ జంటలేనని తెలిపారు. ఇంకా వీరిలో 33 శాతం మంది ఎక్స్ జనరేషన్ వారు కాగా, 28 శాతం మంది జెడ్ జనరేషన్, 22 శాతం మంది పిల్లలు కలిగిన జంటలే ఉన్నాయని వివరిస్తున్నారు. ఇందులో మూడింట ఒకవంతు మంది తమ జీవితభాస్వామి నిద్రపోయాకే వేరేచోటకు వెళ్లి నిద్రిస్తున్నట్టు చెబుతున్నారు. .

**స్లీప్ డివోర్స్**

నిద్రా భంగానికి ముఖ్యంగా జీవిత భాగస్వామి గురక, మధ్య రాత్రిలో పిల్లలు నిద్ర లేవడం, అలారం సౌండ్ వంటివి ప్రధాన కారణాలని చెబుతున్నారు. ఫలితంగా వారిలో నిరాశ, నిస్పృహలు ఆవరించి భాగస్వామిపై అరవడం, కోప్పడటం చేస్తుంటారు. వీటితో పాటు ఇద్దరికీ వేర్వేరు పనివేళలు ఉంటే మరింత ఇబ్బందిగా మారి సమస్యలు వస్తాయని తెలిపారు.

**స్లీప్ డివోర్స్**

భార్యాభర్తలిద్దరి మధ్య గొడవలు, అపార్థాలు రావడానికి నిద్ర కూడా ఒక కారణమని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. మంచి నిద్ర ఉంటేనే దంపతుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెరుగుతాయనీ, విడాకులు తీసుకునే జంటల సంఖ్యా తగ్గుతుందని ది ఒహాయో స్టేట్ యూనివర్సిటీ ఒక అధ్యయనంలో వెల్లడైంది. దీంతో స్లీప్ డివోర్స్ పద్ధతిని పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.



## కిట్స్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కోదాడ మార్చి 8 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు.అలాగే మహిళలు వివిధ రంగాలలో సాధించిన కృషి విజయాలను గుర్తించడానికి వారిని అభినందించడానికి మహిళా దినోత్సవం మార్చి 8 వ తారీఖున జరుపుకుంటామని తెలిపారు. ముఖ్య అతిథిగా శ్రీమతి శ్రీవాణి గారు డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సూర్యాపేట మాట్లాడారు. మహిళ పైలట్ ఉయ్యాల ఖ్యాతి మట్లాడారు. అడ్వకేట్ రాధాకృష్ణమూర్తి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్ నాగార్జున్ రావు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




**కోదాడ మార్చి 8 (సాక్ష్యం)** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక కోదండ రామాలయ ప్రాంగణం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.10 మంది బీద మహిళలను శాలువా తో సన్మానించి,చీర, నూనె ప్యాకెట్ అందించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపమ్మ ను శాలువాతో సన్మానించారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మి ప్రసన్నని సన్మానించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, బెలిదే భరత్, వంగవీటి నాగరాజు, ఐపిసి చల్లా విజయ శేఖర్, ఆర్ఎస్ బోనాల సైదారావు, ఇమ్మడి సతీష్ బాబు - ఇమ్మడి సంధ్యారాణి, బండారు శ్రీనివాసరావు, రంగా కోటేశ్వరరావు, గుడుగుంట్ల సాయి, అఖిల్ సాయి,గరిడేపల్లి లక్ష్మణ్ రావు, ఏపూరి సుధీర్ పాల్గొన్నారు. కిరణ్ టెక్స్టైల్స్ , సీకేఎం ఏజెన్సీస్ వారు సహకరించారు.

## ఘనంగా శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గరుడ ముద్దా, గుట్టపైకి ఫలహారం బండ్లు
ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్సై ధర్మ



**చిట్యాల మార్చి 08(సాక్ష్యం);** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు గరుడ ముద్ద కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే భక్తులు గుట్టపైకి ఫలహార బండ్లు తీయడం జరిగింది. ఆదివారం నాడు శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం జరుగుతుంధి ఎస్సై ధర్మ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భక్తుల అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓర్సు రాజు,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,మాజీ ఎంపిటిసి ముద్దసాని నీతా రమణారెడ్డి, తోల్సుసూరు సైదులు, డైరెక్టర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్..

చిట్యాల మార్చి 08 (సాక్ష్యం):చిట్యాలలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఉపాధీ హామీ పథకం పనుల పదిహేనవ విడుత సోషల్ ఆడిట్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు . ఈ సందర్భంగా 2023 ఏప్రిల్ ఒకటవ తేది నుండి 2025 మార్చి 31వ తేది వరకు ఎన్ఆర్ఈ జీఎస్ లో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలోని ఫీల్ట్ అసిస్టెంట్లు చేసిన పనులకు సంబంధించిన పనుల వివరాలను రికార్డుల్లో నమోదు చేయటం లేదని. చెల్లించిన డబ్బులకు సంబంధించి ప్లే స్లిప్పులు ఇవ్వటం లేదని గుర్తించారు. అంతేకాకుండా గ్రామాలలోని నర్సరీలలో పెంచుతున్నట్లు చేపుతున్నట్లు మొక్కలకు పరిశీలనలో ఉన్న మొక్కలలో తేడాలున్నట్లు గుర్తించారు. ఆనంతరం ఏపీడీ నవీన్ కుమార్ మాట్లాడుతూ పనుల నిర్వహణలో ఉపాధీ హామీ ఫీల్ట్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు నిర్ల్యక్షంగా వ్యవహారించవద్దని లేనట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఫయాజ్, ఎస్ఆర్పీ వెంకన్న, ఎంపీడీఓ కార్యాలయ సూపరిండెంట్ మనోహార్, ఏపీఓ శ్రీలత, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిసెంట్లు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఇవ్వరా...?

* రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది
* తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండి కత్తి లింగన్న




**మిర్యాలగూడ డివిజన్ మార్చి 08 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండి కత్తి లింగన్న అన్నారు మిర్యాలగూడలో ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకాన్ని అమలు చేసి ఎకరాకు 5000 రూపాయల చొప్పున ప్రతి రైతుకు అందించింది ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచినప్పటికీ కూడా నేటికీ పూర్తిస్థాయిలో ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారం ప్రతి ఎకరాకు 7,500 ఇస్తానని ప్రకటించింది నేటికి మూడు ఎకరాల వరకే రైతు బంధం సాయం రైతులకు అరకోరగా అందింది తప్ప నేటికీ పూర్తిస్థాయిలో రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చిన పాపాన పోలే తెలంగాణ రాష్ట్రంలో రైతులను చిన్న చూపుగా చూస్తూ రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేయకపోవడంతో రైతులందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఒకపక్క నకిలీ విత్తనాలు, దొరకని ఎరువులు, అందని ప్రభుత్వ సాయం , గిట్టుబాటు ధరలు అందక రైతుల అవస్థ చెందుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం నేటికీ రైతులను చిన్న చూపుగా చూస్తూ రైతు భరోసా సాయం రైతులకు అందకపోవడంతో అత్యధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టే పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏర్పడ్డది రైతును రాజుగా చేస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతును చిత్రహింసలకు గురి చేస్తుంది పంట వేసే సమయంలో ఇచ్చే ప్రభుత్వ సహాయం పంట కోసే సమయానికి కూడా ఇవ్వకపోవడంతో రైతులు ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని ఆయన అన్నారు. సంవత్సర కాలంగా రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు ఇవ్వడం లేదని ని ఆయన అన్నారు. ప్రభుత్వంపై త్వరలోనే రైతులు తిరగబడే సమయం ఆసన్నమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నరేందర్ వంగూరి కిరణ్ రేవూరి గురువయ్య ప్రభు నకరికంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనలో మహిళలు ముందు ఉండాలి



* సమాజంతో ఎంతో పోరాడుతున్నాం
* వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపురి తిరుపతమ్మ-కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి

**కోదాడ మార్చి 8 (సాక్ష్యం)** లక్ష్యసాధనలో మహిళలు ముందుండాలని, సమాజంతో ప్రతి ఒక్క మహిళ పోరాడుతున్నారని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ-కోదాడ రూరల్ రజిత రెడ్డి అన్నారు. శనివారం మహిళ దినోత్సవం సందర్భంగా టీఎన్జీవో నాన్ గెజిటెడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకల్లో పాల్గొని తిరుపతమ్మ మాట్లాడారు.. పోలీస్ శాఖలు చేస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కోదాడ రూరల్ రజిత రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు లేకుంటే సృష్టి లేదని ఓర్పుకి నేర్పుకి మానత్వానికి ఆదర్శం మహిళలే అన్నారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చరవాణి ద్వారా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు అభినందన తెలుపకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ జానీమియా, దున్న శ్యామ్, కోదాడ పట్టణ టిఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గడ్డం చిరంజీవి, సిహెచ్ పద్మ, కోశాధికారి రాధిక, కేంద్ర సంఘపు సభ్యులు ఫోటు వెంకటేశ్వరరావు, టీఎన్జీవో ఇరిగేషన్ శాఖ జిల్లా అధ్యక్షుడు భూపతి వెంకటయ్య,కార్యదర్శి నందిపాటి రవి, వివిధ యూనిట్ల నుంచి సంఘము యొక్క సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి సిపిఎం నాయకులు



**చిట్యాల మార్చి 08(సాక్ష్యం);**వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి వేసవికాలం ఎండల తీవ్రత పెరుగుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీటి కూడా తీవ్ర సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు శనివారం నాడు చిట్యాల పట్టణంలోని మల్లన్న గుట్ట ప్రాంతంలోని ప్రజా సమస్యల పై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తయిన ప్రదేశం గుట్టల మధ్యన నివాసం ఉంటున్నటువంటి ప్రజలు రానున్న ఎండాకాలంలో ఎండ వేడిమితో పాటు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడే అవకాశం ఉందని ముందస్తు చర్యలు చేపట్టి ఆ ప్రాంత నివాస కుటుంబాలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఇక్కడ ఉన్నటువంటి మంచినీటి బోరును కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ ఆధీనంలో ఉంచుకొని ఇతరులకు నీళ్లు అమ్ముకుంటూ అక్కడి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. మున్సిపాలిటీ ఏర్పాటు కాకముందు ఇంటి నిర్మాణం చేసుకున్నటువంటి ప్రజలకు నామినల్ ఫీజుతో పర్మిషన్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శాఖ కార్యదర్శిఅయితరాజు యాదయ్య , మాదరబోయ నవెంకన్న, బద్దులరమేష్,గణేష్, శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు .

## స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు!..



* బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్

**మిర్యాలగూడ డివిజన్ మార్చి 08 (సాక్ష్యం న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ జ్యోతిబా పూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, "స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో, అక్కడ దేవతలు నివాసం ఉంటారు. స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, జీవం లేదు, సృష్టే లేదు! సమాజాన్ని కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తికి మన వందనం!" అని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరి ముఖాల్లో చిరునవ్వు వెల్లవిరియాలని, ముక్కోటి దేవుళ్ల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతోఅష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శంకరయ్య కు ఆర్థిక సహాయం ఆందజేత



**చిట్యాల మార్చి 08(సాక్ష్యం);** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడటం జరిగింది. ఇట్టి విషయం కానా స్థానిక ప్రతినిధి నాతి స్వామి,పొలగొని విజయ్ ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు,వేంటనే అయన కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని మంజూరుచేసి,ఆర్థిక సహాయాన్ని కానా స్థానిక ప్రతినిధులు నాతి కాటమయ్య, నాతి స్వామి, అంతటి స్వామి, పానుగుల అచ్చాలు, కొండా వెంకన్న, మండల అధ్యక్షుడు మావిడి హనుమంతు, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకట్రామయ్య గారి చేతులమీదుగా బాధితుడు కొమ్మగోని శంకరయ్య కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలగోని విజయ్,డీలర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అంతటి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంతటి సత్తయ్య , అంతటి నరేష్, లోడే మహేష్, కొంపెల్లి అభి,అంతటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ డివిజన్ పరిధిలోని మహిళా సిబ్బందికి ఘన సన్మానం



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 08 (సాక్ష్యం న్యూస్)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ సబ్ డివిజన్ లోని మహిళా సిబ్బంది కి మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిర్యాలగూడ డిఎస్పి కే. రాజశేఖర్ రాజు శాలువాలతో సత్కరించి సన్మానం చేయనైనది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి. నాగార్జున, ఎస్సైలు ఏ. సైదిరెడ్డి, బి. రాంబాబు, డి. హరీష్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మహిళల సాధికారికతోనే అభివృద్ధి

* డీసీసీ అధ్యక్షుడు శంకర నాయక్

**మిర్యాలగూడ డివిజన్ మార్చి 08 (సాక్ష్యం న్యూస్)** మహిళల సాధికారికతోనే సమాజాభివృద్ధికి సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగినులు, ఉపాద్యాయునిలను స్థానిక లక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించాలని పిలుపునిచ్చారు.మహిళల స్వయం సంవృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కేతవత్ ప్రమీల,లలిత భాయి, సరోజ, రమ్యశ్రీ, బుజ్జి, నీలా, రంజిత, సుగుణాలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, కిషన్ నాయక్,మక్లా నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్, అరుణ సైదా,వెంకట్రాం నాయక్, సైదా నాయక్,బద్దు నాయక్,రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

మెదక్ జిల్లా ప్రతినిధి 8 మార్చ్ సాక్ష్యం

ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయస్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు(బాలికలు మరియు మహిళలలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చేగుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్,







కౌడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరపున ఎంపికై జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రావీణ్యం కనబడుచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారులకు అనుకూలంగా ఉంటుందన్నారు.

. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డ్నా నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ మరియు ఉపాధ్యక్షులు ఎం ఎల్ ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బాధ్యులు సాయిబాబ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి
- సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి
- కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి 8 మార్చ్ సాక్ష్యం

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.=శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్





ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు? ఏం అయ్యింది? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా.. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సాధించాలి

- మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవం
- పట్టుదల ఉంటే మహిళలదే పై చేయి
- మహిళలపై చిత్తశుద్ధితోనే ఉచిత బస్ ప్రయాణం కల్పించాం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా ప్రతినిధి 8 సాక్ష్యం

మహిళలు అన్ని రంగాల్లో సాధించాలని... పట్టుదల ఉంటే ప్రతి విజయం మహిళదేనని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకోని మెదక్ ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డా. శివదయాల్ పుష్పగుచ్చాని అందజేసి స్వాగతం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ప్రతి రంగంలో మహిళలు ముందువరుసలో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్ లు రాగి అశోక్, లక్ష్మినారాయణ, ఎస్.డి. క్రిష్ణ, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బాని, హరిత, వేదావతి, స్వరూప, సాదిక్, మైసన్, ఉమర్, తాహేర్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

### కిరణ్ కుటుంబాని ఆదుకుంటాం...

శుక్రవారం మెదక్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పిట్లంబేస్ కు చెందిన కిరణ్ హైద్రాబాద్ ఆసుపత్రికి తీసుకెల్తుండగా మార్గమధ్యలో చనిపోయిన విషయాని మెదక్






ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెల్లగా శనివారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్ళి కుటుంభ సభ్యులను ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతి చెందడం బాధాకరం అని ఆయన అన్నారు. కుటుంబాని అన్నివిధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25% రాయితీని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8 సాక్ష్యం న్యూస్

ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎల్ఆర్ఎస్పై మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాల






యంలో ఎల్ఆర్ఎస్పై స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ, సంబంధిత శాఖల అధికారులు, ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అదేవిధంగా జిల్లాకు సంబంధించిన హెల్ప్ డెస్క్ సాయిరాం జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సెల్ నెంబర్ 9652123655లో, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 9849302943 లో తొర్రూరు, డోర్నకల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7032796623 మరిపెడకు సంబంధించి 9000941275 నెంబర్లలో సంప్రదించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో ఎంపీఓ లను సందేహాలు సమాచారం కొరకు సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలిపారు. మీడియా ద్వారా 2025, మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థు లకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు. మునిసిపల్ కమీషనర్లు, ఎల్టీపీ(లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశాలు ప్రతి మునిసిపల్, మండల, నిర్వహించాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రజలకు ఈ సమాచారాన్ని త్వరగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో మాట్లాడి వారి సందేహాలను సంబంధిత అధికారులతో నివృత్తి కలిగించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయిరాం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మహబూబాబాద్ తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, ల్యాండ్ డెవలపర్స్ ప్లానర్స్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

### యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

మహబూబాబాద్ జిల్లా

డోర్నకల్ నియోజకవర్గ వ్యాపితంగా వివిధ మండలాల్లో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస మౌలిక



సదుపాయాలు ఇవ్వలేదు గత పాలకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ వివరించారు అనంతరం యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వచ్చిన విద్యార్థుల సమస్యలను యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అందజేయడం జరిగింది ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది ప్రత్యేక ంగా ఎమ్మెల్యే నిధి నుండి వారు నిధులు విడుదల చేశారు మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నా మీద ఉన్న నమ్మకంతో విద్యార్థుల కు కావలసిన మైనర్ రిపైర్స్ పనులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు మా ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు అన్నారు వీరబాబు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ఇది ప్రజలు కోరుకునే పాలన మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రజలతో పాటు విద్యార్థులను పై ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యల పైన వారు చేస్తున్న కృషికి యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అభినందిస్తుందని వీరబాబు అన్నారు ఎప్పటికీ ఇలాగే విద్యార్థుల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేయాలని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నామని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ టౌన్ నాయకులు సోహెల్ ప్రణయ్ శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు

## రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికి అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్

మిర్యాలగూడ డివిజన్ మార్చి 08 (సాక్ష్యం న్యూస్)

రాజకీయాలకతీతంగా ప్రతి పేదవానికి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడానికి సిద్ధపడాలని అందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి



వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామంలో ఈరోజు ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్రలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పేదవానికి ప్రభుత్వం కేటాయించేటటువంటి ఇల్లు కేటాయించకపోవడంతో చాలామంది ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్ల హామీ నెరవేర్చడానికి ప్రతి పేదవానికి, అర్హులైన అందరికీ ఇల్లు అందించాలని ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని వారు తెలిపారు. నూతన రేషన్ కార్డులు లేక పాత రేషన్ కార్డులో అదనంగా పేర్లు చేర్చుకునే అవకాశం లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే గ్రామాలలో రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే అందించాలని వారు పేర్కొన్నారు. ఎండాకాలం దగ్గర వస్తున్నటువంటి తరుణంలో గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి మంచినీటి సమస్యకు ముందస్తు పరిష్కారం చూపించాలని వారు తెలిపారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24 25 26 తేదీలలో మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు ఈ ధర్నా విజయవంతానికి నిజానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉన్న వెంకటేశ్వర్లు సిపిఎం శాఖ సభ్యులు నాగరాజు, అంజయ్య ,చిరంజీవి ,మధు, జానయ్య ,శీను, తదితులున్నారు

## మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పుడే దేశాభివృద్ధి:వేముల వీరేశం

### తెలంగాణ రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతుంది

నకిరేకల్ మార్చి 8 (సాక్ష్యం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో శకుంతల పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని





పేర్కొన్నారు.విభిన్న రంగా ల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు.మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు,వారి గౌరవాన్ని పెంచుతూ,స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు.జననం, ఆరోగ్యం,రక్షణ, సంక్షేమం,విద్య,వివాహం గొప్ప పథకాలను మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య,మున్సిపాలిటీ చ్కెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చ్కెర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిట్యాల మార్చి 08(సాక్ష్యం):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో గ్రంథాలయం, పోలీస్ స్టేషన్లో మొత్తం 11 మంది మాజీ ప్రజాప్రతినిధులకు, పోలీస్ మహిళా ఉద్యోగులను ఘనంగా శాలువా తో సన్మానించి షీల్డ్ లు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ధర్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా, ట్రెజరర్ కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవ రెడ్డి, పందిరి రమేష్, పొన్నం లక్ష్మయ్య, కరుణాకర్, పరమేష్, క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు విద్యా రాజకీయ ఆర్థిక సామాజిక రంగంలో సేవలు అందించాలి: ఎర్నేని కుసుమ బాబు

కోదాడ మార్చి 8 (సాక్ష్యం)

మహిళా సోదరిమణులు అన్ని రంగాలలో విద్యా రాజకీయ సామాజిక రంగాలలో ముందుండి సేవలందించాలని కోదాడ మాజీ సర్పంచ్ వెర్నేనేని కుసుమ వెంకటరత్నం, కోదాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నాడు

శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేనేని వెంకటరత్నం ఆధ్వర్యంలో ఆయన నివాస గృహములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలను శాలువులతో సత్కరించారు అనంతరం మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలు సేవా రంగాలలో ముందుండి అందరికి సేవలందించి ఆదుకోవాలని తెలిపారు రాజకీయ రంగాలలో ఎంతోమంది మహిళలు రాణించాలని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా దేశానికి అనేక



సేవలందించారని అలాగే మదర్ థెరీసా నిరుపేదలను కుష్టు రోగులను సేరదీసి అనేక సేవలు సేవలందించారని గుర్తు చేశారు నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో సేవలందించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్నేనేని కుసుమ వెంకటరత్నం, స్వామినేని ప్రమీల రమేష్, గుండపనేని పద్మ నాగేశ్వరరావు, ఒంటి పులి రమా శ్రీనివాస్, తిప్పిరి శెట్టి సుశీల రాజు నెమ్మాది దేవమణి, మాతంగి శైలజ, కేజమ్మ, పందు పద్మ తదితర మహిళా సోదరులు పాల్గొన్నారు

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా జడ రాములు యువసేన

అడవిదేవులపల్లి మార్చి08 సాక్ష్యం: అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన టిడిపి కార్యకర్త నిడికొండ



ప్రసాదు వారి తల్లి నిడిగొండ పిచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా దశదినకర్మ కు తెలుగుదేశం పార్టీ నాయకులు జడ రాములు యాదవ్ యువసేన ఆధ్వర్యంలో 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మున్నా వెంకటేశ్వర్లు యాదవ్ గోళ్ళ మహేష్ చౌదరి ,సాయం సైదయ్య గౌడ్,పచ్చిపాల సైదయ్య యాదవ్ పేర్ల రాజలింగం యాదవ్, మొగిలి సాయి, సిగపట్ల సైదయ్య, సిగపట్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి

సాక్ష్యం న్యూస్, జనగామ జిల్లా డిస్ట్రిక్ట్ బ్యూరో

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో బచ్చన్నపేట మండలంలో చెరువులు ,కుంటలు కాంగ్రెస్ ప్రభుత్వం



నింపాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఎకరం పొలం కూడా ఎండకుండా నీటిని అందించి రైతన్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోపే ఎక్కడికక్కడ పొలాలు ఎండిపోయి రైతన్నకు భారీ నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు కుంటలు నింపడంలో నిర్లక్ష్యం వహించిందని, అందుకే సుమారు 500 మంది రైతులతో బచ్చనపేట చౌరస్తా వద్ద మహ ధర్నా కార్యక్రమం రేపటి రోజు అనగా ఆదివారం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు, రైతుల కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చెరువులు కుంటలు నింపే వరకు పోరాటం చేద్దాం


సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో



బచ్చన్నపేట చౌరస్తా లో జరిగే మహాధర్నకు తరలి వెళ్దామని బిఆర్ఎస్ పార్టీ కొన్నె గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పరపు సిద్ధారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో నీళ్ల కోసం జరుగుతున్న మహాధర్నా కార్యక్రమానికి కొన్నే గ్రామం నుండి రైతులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క ఎకరం కూడా ఎండకుండా నీళ్లను అందించినమని ,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళని ఇవ్వలేక రైతులను అరిగోస పెడుతుందని అన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు.

## అంతర్జాతీయ కబడ్డీ బోర్డు మెంబర్ జగదీష్ యాదవ్ కు జాతర ఆహ్వానం పత్రిక అందజేసిన చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి 08 సాక్ష్యం : నల్లగొండ జిల్లా ఆమనగల్లు శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర జాతరమహోత్సవంసందర్భంగా ఈనెల 12 నుండి 14 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర ను పురస్కరించుకొని నిర్వహించనున్న తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఇన్విటేషన్ పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్న కబడ్డీ ఇంటర్నేషనల్ టెక్నికల్ బోర్డు మెంబర్ జగదీష్ యాదవ్, తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్,తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



మహేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. భూలోకరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య ను శనివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ ప్లేయర్ వల్లంపట్ల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# మహిళ సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని పెద్దపీట

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోసమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీటవేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అన్నారు. శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరాడి మార్చి 8న మహిళలు తమ హక్కుల ను సాధించుకున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో

సమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీటవేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అన్నారు. శనివారం

మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరాడి మార్చి 8న మహిళలు తమ హక్కుల ను సాధించుకున్నామన్నారు.

బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్,





సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాధాక్ అలీ మహిళ సమాఖ్య నాయకులు రజినీ అశ్వినీ, లత రాజమ్మ లక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారు

సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని

మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన

ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాధాక్ అలీ, మహిళ సమాఖ్య నాయకులు రజినీఅశ్వినీ, లత రాజమ్మ, లక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 8(సాక్ష్యం న్యూస్ )

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళలకు ఆట పోటీలు మరియు చేయాలని ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్నారన్నారు, మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని మా ప్రభుత్వ ఉద్దేశం, మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు ఆట పోటీల్లో గెలుపొందిన మహిళల అందరికీ బహుమతులను ప్రధానం చేశారు




సంగీతం మరియు నృత్యాల పోటీలను నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి... ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి విచ్చేసిన మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటగా నిర్వహించిన కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఏ రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే అన్నారు, మహిళలు ఇంటి గౌరవాన్ని కాపాడుతారని, ముఖ్యంగా మహిళలు విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని వారు అన్నారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా కోటీ మంది మహిళలను కోటీశ్వరులను అనంతరం మహిళా దినోత్సవానికి విచ్చేసిన మహిళలందరికీ ఎమ్మెల్యే గారి దంపతులు శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలు అందరూ మహిళల పట్ల ఇంత శ్రద్ధతో ఇంత అభిమానంతో నారాయణఖేడ్ నియోజకవర్గం లో గతంలో ఎప్పుడు ఏ నాయకుడు చేయలేని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేసినందుకు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి మా మహిళా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,రమేష్ చౌహాన్, సంగన్న న్యాయవాది,శివ రాథోడ్,శ్రీకాంత్ రెడ్డి,స్వప్న,పల్లవి పరుశురాం మాజీ సర్పంచ్లు, వాణి సంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,మరియు వివిధ మండలాల యమ్ ఈ ఓ లు, వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

### హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు సమయం వృధా కాకుండా సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునన్నారు. హన్మకొండ కాళోజి కళా క్షేత్రం లో శనివారం కులసంఘాల మీడియషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. చిన్న చిన్న తగాదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు,





వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి. హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి. జీవన్ గౌడ్, ఎం. రమేష్ బాబు,వివిధ కుల సంఘాల పెద్దలు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్,బీసీ నాయకులు సాంబరాతి మల్లేశం, నీలారాపు నరేందర్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ రాములు కుటుంబానికి నేనున్నాను అని భరోసా కల్పించిన సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేటమండల కేంద్రంలోని పిలుట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు కుటుంబాన్ని



పరామర్శించిన మహేష్ గుప్తా మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ రాముల కుటుంబానికి నేను అండగా ఉంటాను అని ఆ కుటుంబానికి భరోసా కల్పించి వారి సొంత నిధుల నుండి 10000/- లు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికురాలు అనారోగ్యంతో మృతి చెందిన రెడ్డిపల్లి రామమ్మ ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000.వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి నాయిని దామోదర్ రెడ్డి చింత స్వామి పిల్లుట్ల గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెల్లి శివకుమార్ గ్రామ మాజీ ప్రెసిడెంట్ బబ్బూరి వెంకటేష్ మాజీ వైస్ ప్రెసిడెంట్ చింత మధు పిల్లి ఏ స్వాములు పిల్లి కృష్ణ బోను పుల్లయ్య మోనగారి సత్యనారాయణ దప్పు నర్సింలు సంద్ర సతీష్ పెద్దపులి శంకర్ కమ్మరి సురేష్ దాసరి వీరేష్ బుర్ర పోచ గౌడ్ పిల్లి మధు దాసరి రాములు గులేగారి రామచంద్రం టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్లో పడిన కారు

### ప్రమాదంలో తండ్రి కూతురు బాబు మృతి

హౌఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్లోహౌకారు పడిపోయింది. ఈప్రమాదంలోహౌ బాబు మృతి చెందగా స్థానికులు మహిళను కాపాడగా తండ్రి కూతురు గల్లంతయ్యారు. అనంతరం తండ్రి కూతురు మృతిదేహాలు లభ్యమయ్యాయి. హౌ దీంతో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.



గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (30)తోపాటు ఆయన కూతురు ఎస్సారెస్పీ కెనాల్లో పడి గల్లంతయ్యారు. ఈ దుర్ఘటనలో ప్రవీణ్ కొడుకు చిన్నారి సాయివర్ధన్ (2) మృతి చెందగా భార్య ను స్థానికులు కాపాడారు. వరంగల్ లో నివాసం ఉంటున్న ప్రవీణ్ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి వరంగల్ నుంచి కారులో స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈక్రమంలోనే సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్లో వీరు ప్రయాణిస్తున్న కారు పడిపోయింది. దీంతో ప్రవీణ్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు తాడు సాయంతో భార్య కృష్ణవేణిని కాపాడారు. అప్పటికే బాలుడు సాయివర్ధన్ మరణించాడు. ప్రవీణ్, ఆయన కూతురు చైత్ర సాయి (4) కారు సహా నీటిలో గల్లంతయ్యారు. డ్రైవింగ్ సమయంలో ప్రవీణ్ కు చెస్ట్ పెయిన్ రావడంతో కారు ప్రమాదవశాత్తు కెనాల్ లో పడిపోయినట్లు తెలుస్తుంది. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తున్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## వనిత ప్రగతి బావుటా

### పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, (సాక్ష్యం):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలమూరు రెడ్డి సేవ సమితి బికె రెడ్డి కాలనీలో మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.



మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి మహిళ స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళ ముందంజలో వుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించు కుంటుందని ఆమె తెలిపారు. ప్రతి రంగంలో మహిళల పాత్ర ఎంతో ఉందని, ఓపిక శ్రమించే తత్వం మహిళల స్వంతమని ఇదే వారిని ముందుకు నడిపిస్తున్నదని తెలిపారు. మహిళలు ఎలాంటి అంశంపై నను స్వయం నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదిగాలని, మహిళల అక్షరాస్యత పెరిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళలు అంతరిక్షంలో తమ సత్తా చాటుకుంటున్నారని , తల్లిదండ్రులు కూడా బాలిక విద్యను ప్రోత్సహించి వారిని స్వశక్తితో ఎదిగి జీవితంలో స్థిరపడేలా తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డాక్టర్లు లక్ష్మీరేణుక, మయూరి లను సన్మానించారు. మహిళా విభాగం సభ్యులు నర్మద, వరలక్ష్మీ, శశికళ, హేమలత, స్వరూప, శోభ, అనిత, వంశీలత, సునీతా, వనజ, పద్మజ , సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ములుగు ప్రతినిధి మార్చి 8సాక్ష్యం న్యూస్
అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా



నిర్వహించారు.ముందుగా ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్.. చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. సిబ్బంది కి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టి లో ఏలాంటి స్వార్థం ఆశించకుండా కల్మ షం లేని మనసుతో సేవ చేయగలిగేది ఒక్క అమ్మ మాత్రమే అంతటి గొప్ప మాతృ మూర్తులకు శతకోటి వందనాలు తెలిపారు. మహిళ కానిస్టేబుల్ లను శాలువతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

ములుగు ప్రతినిధి మార్చి 08 సాక్ష్యం న్యూస్
మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రివర్యుల ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని రోహీర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్ తండ్రి కుర్మ సమ్మయ్య. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పెద్ద



సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారూ.మండల, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు మధుబాబు, విజయ్ కుమార్, నాయకులు గంపల శివ.మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సయ్య, జోడే నర్సయ్య, అల్లంల మహేష్,అల్లంల చిన్న బుచ్చయ్య, యాఖుబ్ పాషా, జాడి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి చిరుత పులి సంచారం కలకలం..

రాజన్న సిరిసిల్ల జిల్లా:
వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామ అటవీ శివారులో చిరుత సంచారిస్తునట్లు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.. ఓ పాడి గేదెపై చిరుత దాడి చేసి చంపినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేయగా..అయితే గేదెపై దాడి చేసింది నిజంగా చిరుతేనా లేదంటే మరేదైనా అనేది నిర్ధారణ కావాల్సి ఉంది..



## మహిళా మణులను శాలువాతో సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మహిళాలు ఆర్థికంగా ఎదగాలి.. మహిళామణుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

ములుగు ప్రతినిధి మార్చి 08 సాక్ష్యం న్యూస్
మహిళా మణులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనం గా సన్మానించారు. రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులను శాలువాతో సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, మండలంలోని అన్ని



అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

ములుగు ప్రతినిధి మార్చి 08 సాక్ష్యం న్యూస్
సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర



ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు.
కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మహిళా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి..

నారాయణఖేడ్ నియోజకవర్గంబిమార్చ్ 8(సాక్ష్యం న్యూస్ )
మనూర్ మండల పరిధిలోని బాదాల్ గావ్ గ్రామం లో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముందుగా మహిళా మనులందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు మహిళల కోసం అన్ని రంగాల్లో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు,ఇప్పుడున్న కాలంలో చాలావరకు బాల్యవివాహాలు తగ్గయని, ప్రతి ఒక్కరూ పిల్లలకు తప్పకుండా కనీసం డిగ్రీ పూర్తి అయ్యే వరకు వివాహాలు చెయ్యద్దు అయితే వాళ్లకు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలని మరియు వారికి పుట్టబోయే పిల్లలకు కూడా ఎంతో కొంత విద్య పట్ల సహాయం చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా లో మన నారాయణఖేడ్ నియోజకవర్గంనికి అందులో బాదల్ గావ్ గ్రామానికి ఉత్తమ మహిళల గ్రామంగా ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ ఇది జిల్లా



స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరియు దేశస్థాయిలో ఈ గ్రామానికి మరింత పేరు రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండలాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, దిగాంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్లు, అశోక్ రెడ్డి ,చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి, విష్ణువర్ధన్ రెడ్డి,దత్తు రెడ్డి,విజయ్ కుమార్, నింగప్ప పాటిల్,%స్త్ర%.ప్రభు,%ఖ%.కృష్ణ,డా. అమృత్,డా.తుకారాం,. పవన్,మరియు, బాదల్ గవ్ గ్రామ మహిళా మణులందరూ, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నగర ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేదని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయన్నారు. రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అండదండలతో యధేచ్చగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్న భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్టు అనేక పోరాటాల ఫలితంతో ప్రకటించినప్పటికీ నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితుల కోరికల కనుగుణంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే పూనుకోవాలని అన్నారు.ఈ క్రమంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందుకు నాందిగా గుర్తించిన సమస్యలపై మార్చి 12న మున్సిపల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారుల స్పందన బట్టి పోరాటాల రూపకల్పనకు పూనుకోవాలని నిర్ణయించారు.ఈసమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గెని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

ములుగు ప్రతినిధి మార్చి 08 సాక్ష్యం న్యూస్
రాష్ట్ర మంత్రివర్యుల ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు



,కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం -కమలాపురం రహదారి మధ్యలో ప్రమాదవశాత్తు మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి 15 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ సిబ్బందిని కోరుతూ, బాధితులను పరామర్శించినారు. విషమంగా ఉన్న బాధితులను వరంగల్ ఎంజిఎంకు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, నాయకులు గంపల శివ.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, పెద్ది రాజబాబు, రామ్ దీన్ శీను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.

### శిరీష, జిల్లా సంక్షేమ అధికారిణి.

ములుగు ప్రతినిధి మార్చి 08సాక్ష్యం న్యూస్
జిల్లా కలెక్టర్ శ దివాకర ఆదేశాల మేరకు ఆదివారం ములుగు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధులు %ద% ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో జిల్లా స్థాయి లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు డాక్టర్. ధనసరి అనసూయ ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా లో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచినవారికి ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు కూడా మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందించడం జరుగుతుందని అన్నారు.
మన ములుగు జిల్లాలోని మహిళా ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పెద్దఎత్తున ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో సాక్ష్యం న్యూస్
మచ్చలేని నాయకుడు, కార్యకర్తలకు ధైర్యం ఇచ్చే అండదండలైన నాయకుడు, జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత,జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి



ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మీడియా ద్వారా కోరారు. గోపాల్ నగర్ గ్రామంలో ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతు జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, కార్యకర్తలను కాపాడుకుంటూ, జనగామ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన ఏకైక నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం%ౌ% పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి , మంత్రిగా నియమించాలని ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ నాయకులు వల్లల సత్యనారాయణ,వద్ది ఎల్లయ్య, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్,నీల నవీన్, జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సాక్ష్యం హుజురాబాద్:
హుజరాబాద్ ఏసీబీ కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా



దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సబ్ డివిజన్ పరిధిలోని మహిళ పోలీసులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరిస్తున్నారని అన్నారు. మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువు ఉంటారనే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని, స్త్రీలలో తల్లిని చూడాలనిఅన్నారు .కఠినమైన పోలీసులు ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా రక్షణ కోసం ప్రభుత్వ అనేక చట్టాలు చేసిందని వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు అంతర్జాతీయ పోటీల్లో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకోవచ్చు దేశ గౌరవాన్ని మరింత పెంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజర్వాడ్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐలు ఒరుగంటి రవి, కిషోర్ లతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

### మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన షర్మిల

విజయవాడ,మార్చి8(సాక్ష్యం): మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్టాక్ర్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్ని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు, తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15 వేలు లాంటి పథకాలు ఇస్తామని.. మహిళలకు టోకరా పెట్టారు తప్పిస్తే ఉద్ధరించింది శూన్యమని వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు

## సాగునీటి కోసం రైతుల ఆందోళన

### మద్దతు తెలిపిన సిపిఎం కార్యాదర్శి

కాకినాడ,మార్చి8(సాక్ష్యం): సాగునీరు సక్రమంగా అందడం లేదని తాళ్లరేవు నీటి పారుదల శాఖ ఏఈఈ కార్యాలయం వద్ద రహదారిపై రైతులు బైఠాయించి శనివారం పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపి ప్రభుత్వం తక్షణమే ఎద్దడి లేకుండా సాగునీటిని అందించాలని, అందుకు అధికారులు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. రాజశేఖర్, వల్లు రాజబాబు తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

### భారీగా ఏర్పట్లు చేసిన తిరుమల అధికారులు
### ఉత్సవాల నేపథ్యంలో ఆర్జిత సేవలు రద్దు

తిరుమల,మార్చి8(సాక్ష్యం): శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9వ తేదీఆదివారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్ప చుట్టూ నీటి జల్లులు పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు.తెప్పోత్సవాల కారణంగా 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకారణ సేవ, మార్చి 11, 12, 13 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణసేవను రద్దు చేశారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో 'నీరాళి మండపాన్ని' నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి. తొలిరోజు సాయంత్రం సీత ,లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## సానుకూల దృక్పథం..మితాహారం

### నిరంతరంగా పనిలో నిమగ్నం కావడం
### ఇవే తన ఆరోగ్య రహస్యాలు..చంద్రబాబు

ఒంగోలు,మార్చి8(సాక్ష్యం): ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా,ప్రశాంతంగా ఎలా ఉండగలుగుతున్నా నంటే... అందుకు పాజిటివ్ దృక్పథం అని సిఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఓ వైద్య విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర సమాధానమిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ధవీడుకు చెందిన వైద్య విద్యార్థిని తరణి.. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రశ్నలు వేశారు. దీంతో సీఎం తన ఆరోగ్య సూత్రాలను వివరించారు. 'నిద్ర లేచిన దగ్గర నుంచి పడుకొనే వరకూ పనిలోనే ఉంటాను. మీ కన్నా చురుగ్గా, కొంత మంది యువకుల కన్నా ముందు చూపుతో ఉంటా. ప్రజలకు మంచి చేయాలనే స్వార్థం ఉంది. ఆ మంచి పేరు దక్కించుకోవాలని నిరంతరం ఆలోచిస్తా. అందువల్ల ఎప్పుడూ పాజిటివ్ ఆలోచనలతోనే ఉంటా. మన నాలుకే మన శత్రువు. మిఠాయిలు చూస్తే తినాలనిపిస్తుంది.. అలా నియంత్రణ కోల్పోతే మధుమేహం వస్తుంది. అక్కడితో ఆగదు మరికొన్ని వ్యాధులు వస్తాయి. అందువల్ల ఆహారాన్ని మితంగా తీసుకోవాలి. చాలా వరకు మందులకు అలవాటు పడకూడదు. ఒకసారి శరీరం మందులకు అలవాటు పడితే డోస్ పెంచుకుంటూ పోవాల్సిందే. దాని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశముంది. మన ఆరోగ్యం పట్ల నిత్యం పర్యవేక్షణ ఉండాలి. నేను ఓ ఉంగరాన్ని ధరిస్తా. ఇది ఎలక్ట్రానిక్ డివైజ్.. నా ఆరోగ్య సమాచారాన్ని పర్యవేక్షిస్తుంది. ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నానని చంద్రబాబు వివరించారు. 'గతంలో అధిక సంతానం వద్దని తానే చెప్పాను. దేశం కోసం అలా చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పిల్లలను కనాలని చెబుతున్నాను. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉన్నాయి. ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం. వీటితోపాటు ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం.

# ఆడవాళ్ల జోలికి వస్తే...అదే చివరి చూపు

### వారి రక్షణకు ప్రత్యేకంగా యాప్ తీసుకొచ్చాం
### మహిళల రోణలో రాజీలేదన్న సిఎం చంద్రబాబు



ఒంగోలు,మార్చి8(సాక్ష్యం): ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. అదే మీకు చివరి రోజు అవుతుందని అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నా కుటుంబంతో పాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థని భువనేశ్వరి డెవలప్ చేశారని ప్రశంసలు కురిపించారు.. ఇక, నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశానని గుర్తుచేసుకున్నారు.. గంజాయి, డ్రగ్స్ తాగి ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. మహిళలను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్తా. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు. మహిళలను బలవంతంగా మీటింగ్ కి తీసుకువచ్చి బయటకు వెళ్ళకుండా చేసేవాళ్లు అని విమర్శించారు. అయితే, మహిళలు ఇంటి నుండి పని చేసేందుకు గ్రామాల్లో వర్క్ స్టేషన్లు పెడతాం. కంపెనీలు తీసుకువచ్చే బాధ్యత నాది.. పని చేసే విధానం మీదని సీఎం చంద్రబాబు అన్నారు.. చైనా, జపాన్‌లో జనం సంఖ్య తగ్గిపోతుంది. సంపాదించింది అనుభవించడానికి కూడా వారసులు లేకుండా పోతున్నారన్న ఆయన.. గతంలో ఒక్కరినే కనమని చెప్పాను. ఇప్పుడు వీలైనంత ఎక్కువ మందిని కనమని చెబుతున్నాను. గతంలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అవకాశం లేకుండా చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరి కంటే తక్కువ ఉంటే పోటీ చేసే అవకాశం లేకుండా చట్టం తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.. తల్లికి వందననం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 ఇస్తాం. ఐదు మంది పిల్లలు ఉన్నా.. 60వేలు ఇస్తామన్న ఆయన.. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎన్ని సార్లు అయినా మెటర్నిటీ సెలవులు ఇస్తాం అన్నారు.. విజన్ 20-20 ఇచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశాం. 2047కి ప్రపంచంలో అగ్ర దేశంగా భారత దేశం ఉంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రతన్ టాటా ఛైర్మన్ అయిన తరువాత టాటా కంపెనీని ఆకాశానికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెడుతున్నాం అన్నారు..మహిళల కోసం 45 శాతం పెట్టుబడి రాయితీ ఇస్తున్నాం. ప్రజల కోసం వాట్సాప్ గవర్నర్ తీసుకువచ్చాం.. ఏ పని కావాలన్నా వాట్సప్ గవర్నర్ లో అయిపోతుందన్నారు.. వాట్సాప్ ద్వారా 200 సర్వీసులు ఆన్ లైన్ లో పెట్టాం? రాబోయే రోజుల్లో వెయ్యి సర్వీసులు పెడతామని వెల్లడించారు.. మహిళలు ఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ లాంటి ప్రత్యేక కాఫీ షాప్ లాగా కావాలన్నారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు..

## మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ కారణం

### చట్టసభల్లో వారి ప్రవేశం..ఆయన పెట్టిన భిక్ష
### వంటింటి నుంచి అంతర్‌ఆజతీయస్థాయికి ఎదగిన మహిళ
### మహిళాదినోత్సవ వేడుకల్లో మంత్రి అనిత

విజయనగరం,మార్చి8(సాక్ష్యం): మహిళలపై ఆధారపడి ప్రస్తుతం ప్రభుత్వాలు నడుస్తున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆడపిల్లలే ముఖ్యం అని ఇప్పుడు సమాజం భావిస్తుందని అన్నారు. గణనీయమార్పుకు ఇది నిదర్శనమన్నారు. వంటింటి నుంచి అసెంబ్లీలో అధ్యక్ష అనే స్థాయికి మహిళలు ఎదిగారని అంటే అన్న ఎన్టీరామారావు చొరవ అని చెప్పకతప్పదన్నారు.

విజయనగరంలోని రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్త్రీ నిధీ చెక్కును మహిళలకు మంత్రి అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు దేవతలతో సమానం.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం సమాజ బాధ్యత.. సమాజంలో మహిళలు రోజురోజుకు ముందుకు వెళ్తున్నారు.. మహిళల కన్నా పురుషులు ఎక్కువుగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని క్రైమ్ రికార్డ్స్ చెబుతున్నాయి.. మహిళలకు ధైర్యం, ఆత్మస్థైర్యం ఎక్కువ అని మంత్రి అనిత పేర్కొన్నారు. ఇక, మహిళలు ఎప్పుడో సాధికారత సాధించారు అని హోంమంత్రి అనిత తెలిపారు. డ్వాక్రా సంఘాలు ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు.. నేను ఒక సాధారణ టీచర్ ను.. రాజకీయాలు అనేసరికి కోట్లు ఉండాలనికుంటారు.. కానీ, చద్రబాబు నన్ను చదువు అడిగారు.. కేవలం నా చదువే-నా పెట్టుబడి.. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.. ఆడపిల్లలకు రక్షణ శక్తి యాప్ ఉంది..

ఆడపిల్లలను ధైర్యంగా పెంచండి అని పిలుపునిచ్చింది. చదువు తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తిగా ఇవ్వాలి.. ఆడపిల్లల లాగే మగ పిల్లలను కూడా జాగ్రత్తగా, క్రమశిక్షణగా పెంచాలి అన్నారు. మగ పిల్లలను మంచి పౌరులుగా తీర్చి దిద్దండి అని సూచించింది. సూపర్ సిక్స్ పథకాలు అతి త్వరలోనే అమలు కానున్నాయని వంగలపూడి అనిత చెప్పుకొచ్చింది.



## సమాజ నిర్మాణలో అసలైన శిల్పి..స్త్రీమూర్తి

### మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృషి
### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు


అమరావతి,మార్చి8(సాక్ష్యం): సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ది పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు. 'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.




# చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

### పార్లమెంటరీ నిబంధలనే అసెంబ్లీలు పాటిస్తాయి
### ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
### మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం
### ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్

న్యూఢిల్లీ,మార్చి8(సాక్ష్యం): శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటిశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మెయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫ్ఫీ ÷నైల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు.



# నేడు న్యూజిలాండ్, భారత్ జట్ల మధ్య ఫైనల్

- చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన భారత్
- టీమిండియాకు 37 ఏళ్ల రికార్డు బ్రేక్ ఛాన్స్
- న్యూజిలాండ్ పై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్న టీమిండియా
- అద్భుతమైన ఫామ్ లో భారత కీలక ఆటగాళ్లు
- విజయాలతో స్వారీ చేస్తున్న ఇండియా
- ఛాంపియన్స్ ట్రోఫీలో రుసగా మూడోసారి ఫైనల్‌లోకి అడుగు



నేడు దుబాయ్‌లో జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అజేయ భారత్ బలమైన న్యూజిలాండ్‌తో తలపడనుంది. 8 జట్లు పాల్గొనే ఈ మెగా ఈవెంట్ దాదాపు 8 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కొత్త విజేతను పొందనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ చేతిలో ఓడిపోయిన భారత్ వరుసగా రెండోసారి టైటిల్ గెలవలేకపోయింది. ఇదిలా ఉండగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరుకోవడం భారత్ వరుసగా మూడోసారి, ఈ ఘనత సాధించిన తొలి జట్టుగా ఇది నిలిచింది. రోహిత్ శర్మ, అతని బృందం ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించగలిగితే, టీం ఇండియా చరిత్ర సృష్టిస్తుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఇరుజట్ల మునుపటి మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచింది. వరుసగా 3 విజయాలతో గ్రూప్ ఏలో అగ్రస్థానంలో నిలిచింది. సెమీఫైనల్లో వన్డే ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత్ టైటిల్ మ్యాచ్‌కు చేరుకుంది. మరోవైపు, న్యూజిలాండ్ కరాచీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆతిథ్య పాకిస్థాన్‌పై విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, వారు వరుసగా బంగ్లాదేశ్ విజయం, భారత జట్టుపై ఓటమిని ఎదుర్కొంది. సెమీ-ఫైనల్స్‌లో, బ్లాక్‌క్యాప్స్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, భారత్‌తో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుంది. టోర్నమెంట్ విజేత కోసం ప్రపంచం ఎదురు చూస్తోంది. ఐసీసీ నాకౌట్ దశల్లో రెండు జట్ల మధ్య గత రికార్డులు న్యూజిలాండ్‌కు అన్ని ఫార్మాట్లలో స్పష్టమైన ఆధిక్యాన్ని ఇస్తున్నాయి. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌లలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ రికార్డును మనం పరిశీలిస్తే, నాలుగు సార్లు తలపడ్డాయి. ఇందులో బ్లాక్‌క్యాప్స్ మెన్ ఇన్ బ్లూపై 3-1 ఆధిక్యంలో నిలిచింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019, 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. భారత జట్టు సాధించిన ఏకైక విజయం ఇటీవలి మ్యాచ్ అయిన 2023 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్‌లో వచ్చింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో క్రిస్ కైర్న్స్ చేసిన మ్యాచ్ విన్నింగ్ సెంచరీతో 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడం ద్వారా న్యూజిలాండ్ తొలి ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. 2021లో చరిత్రను పునరావృతం చేసింది. ఫైనల్‌లో భారతదేశాన్ని ఓడించి, రెండవ ట్రోఫీని గెలుచుకుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన 119 వన్డే మ్యాచ్‌లలో భారత్ 61 మ్యాచ్‌లలో విజయం సాధించగా, న్యూజిలాండ్ 50 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక వన్డే మ్యాచ్ టై కాగా, 7 మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. రాబోయే టైటిల్ పోరులో న్యూజిలాండ్‌ను ఓడించిన వెంటనే భారత జట్టు చారిత్రాత్మక ఘనతను సాధిస్తుంది. నిజానికి, ఇది భారతదేశానికి మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది. ఈ ఐసీసీ ఈవెంట్‌ను మూడుసార్లు గెలుచుకున్న ప్రపంచంలోనే తొలి జట్టుగా అవతరిస్తుంది. మొదటిసారిగా, భారత జట్టు 2002లో శ్రీలంకతో కలిసి ఉమ్మడి విజేతగా ప్రకటించారు. ఆ తర్వాత, ఎంఎస్ ధోని కెప్టెన్సీలో, భారత జట్టు 2013 లో ట్రోఫీని అందుకుంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అత్యంత విజయవంతమైన జట్లు ఆస్ట్రేలియా, భారత్. ఇవి చెరో రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. 1988లో షార్జా కప్ ఫైనల్లో రవిశాస్త్రి నేతృత్వంలోని టీమిండియా 42 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఆ తరువాత 2000లో సచిన్, గంగూలీ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించినా కివీస్ చేతిలో ఓటమి తప్పలేదు. 2005లో ముక్కోణపు వన్డే సిరీస్ లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఫైనల్లో కివీస్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఆపై చివరగా 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లో భారత్ ను ఓడించి కివీస్ టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ పై విజయం సాధించి మూడున్నర దశాబ్దాల రికార్డును బ్రేక్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్ అద్భుతమైన ఫామ్ లో ఉండటం.. బౌలింగ్ లో షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వికెట్ల వేట కొనసాగిస్తూ ఫైనల్ ఓటములకు కివీస్ మీద భారత్ ప్రతీకారం తీర్చుకునే ఛాన్స్ ఉంది. అక్షర్ పటేల్, రాహుల్ అవసరమైన పరుగులు చేస్తున్నారు. ఫైనల్లో రోహిత్ కనుక 20 ఓవర్ల వరకు నిలబడితే భారత్‌కు తిరుగుండదు. కాగా పిచ్ స్వభావం కాస్త క్రిటికల్ కావడంతో టాస్ కీలకం కావచ్చు. మ్యాచ్ గడిచే కొద్దీ పిచ్ తీరు మారుతుంటుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో ఛాన్స్ తీసుకునే పరిస్థితి లేదు. అందుకే జట్టులో మార్పులు అవసరమని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎక్కువ మంది స్పిన్నర్లతో ఆడినట్టు ఈసారి ఆడకపోవచ్చు. మరో పేసర్ కమ్ ఆల్‌రౌండర్ అవసరముంది. అందుకే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, మొహమ్మద్ షమితో బౌలింగ్ విభాగం సిద్ధం కావచ్చు.

ఇక బ్యాటింగ్ ఆర్డర్ అలానే ఉండే అవకాశముంది. శుభమన్ గిల్ వరుసగా విఫమౌతుండటం కాస్త ఆందోళన కల్గిస్తోంది. అయితే ఒకసారి ఫామ్‌లో వస్తే అతనికి తిరుగుండదు. అందుకే ఫైనల్‌కు మరో అవకాశం ఇవ్వవచ్చు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ ఎప్పటిలానే అదే ఆర్డర్ కొనసాగిస్తారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షట్ పటేల్ ఉండనే ఉంటారు. అంటే కేవలం బౌలింగ్ విభాగంలో ఒక్క మార్పు తప్ప మిగిలింది యధాతధంగా ఉండవచ్చు. అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో.. ఫైనల్ లో స్పిన్నర్లే కీలక పాత్ర పోషించే అవకాశముంది. స్పిన్నర్ల విషయంలో భారత్ కు దీటుగా ఉంది న్యూజిలాండ్. కాబట్టి రెండు జట్ల స్పిన్నర్ల మధ్య హోరాహోరీ పోటీ ఖాయమనేలా కనిపిస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో నలుగురు స్పిన్నర్లలో బరిలోకి దిగింది టీమిండియా. అనువజ్ఞుడైన ఆల్ రౌండర్ జడేజా, క్రాఫ్టీ ఫింగర్ స్పిన్నర్ అక్షర్ పటేల్, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, లెఫ్ట్ ఆర్మ్ ర్రిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్‌తో బలంగా ఉంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచులన్నింటిలోనూ ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను గట్టిగానే కట్టడి చేశారు మన స్పిన్నర్లు. అందుకే ఫైనల్ కోసం స్పిన్నే ప్రధాన అస్త్రంగా భారత జట్టు సిద్ధమైంది. రైట్ హ్యాండ్ బ్యాటర్లపై అక్షర్ పటేలా, రవీంద్ర జడేజా ఎక్కువ ప్రభావం చూపించారు. అక్షర్ విషయానికొస్తే 4 మ్యాచ్‌ల్లో 4.51 ఎకానమీతో 5 వికెట్లు దక్కించుకున్నాడు. పవర్ ప్లేలో తన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ తో బాగా ఎఫెక్ట్ చూపించాడు. జడేజా విషయానికొస్తే మధ్య ఓవర్లలో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా సెమీఫైనల్ లో చాలా బాగా ఆడాడు. అతడు 4 మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో 4 వికెట్లు పడగొట్టాడు. లెగ్‌స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.. తన మిస్టరీ స్పిన్‌తో రెండు మ్యాచ్‌ల్లో 4.55 ఎకానమీతో ఏడు వికెట్లు తీశాడు. గ్రూప్ దశలో కేవలం 42 పరుగులకే 5 వికెట్లు తీసి చెలరేగాడు. కాబట్టి ఇతడిని ఫైనల్ లో ఎదుర్కోవడం కివీస్ కు కష్టమే. చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ తప్ప ఇతర స్పిన్నర్లు అంతా ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం మంచి విశేషం. కుల్‌దీప్ 4 మ్యాచ్‌ల్లో 5.01 ఎకానమీతో 5 వికెట్లు తీశాడు. ఆఖరి ఓవర్లలో అతడు మంచిగా రాణించాడు. ఈ టోర్నీలోని ఆఖరి పది ఓవర్లలో ఎక్కువగా సేపు బౌలింగ్ చేసిన భారత స్పిన్నర్ అతడే కావడం విశేషం. 10.3 ఓవర్లలో 5.52 ఎకానమీ రేట్‌తో 4 వికెట్లు పడగొట్టాడు.

# ముంబై ఇండియన్స్ కు ఎదురు దెబ్బ

## గాయం నుంచి ఇంకా కోలుకోని బుమ్రా..

## పలు మ్యాచ్ లకు దూరమయ్యే అవకాశం



ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందే ఐదుసార్లు చాంపియన్స్ ముంబై ఇండియన్స్ కు ఎదురు దెబ్బ తగిలేలా ఉంది. ఆ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా.. గాయం నుంచి ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. గత జనవరిలో సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో గాయపడిన బుమ్రా.. అప్పటి నుంచి విశ్రాంతి తీసుకుంటున్నాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న బుమ్రా.. బెంగళూరులోని ఎన్సీఏలో చికిత్స తీసుకుంటున్నాడు. అలాగే అక్కడే బౌలింగ్ ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు. అయితే ఏప్రిల్ నెల తొలి వారం వరకు బుమ్రా మెగాటోర్నీలో బౌలింగ్ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ వర్గాలు కాస్త టెన్షన్ పడుతున్నాయి. నిజానికి బుమ్రా.. బీసీసీఐ మెడికల్ టీమ్ అండర్లో ఉన్నాడు. వాళ్లు అతనికి కాస్త కాస్త వర్క్ లోడ్ పెంచుతూ ఫుల్ ఫిట్ గా అయ్యేందుకు ట్రై చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రా.. పూర్తి స్థాయిలో ఫిట్ అయి మెడికల్ టీం నుంచి క్లియరెన్స్ వస్తేనే తను ఐపీఎల్లో బరిలోకి దిగుతాడని తెలుస్తోంది. వచ్చే జూన్ నుంచి ఇంగ్లాండ్ లో భారత్ సుదీర్ఘంగా పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఐదు టెస్టులు ఆడనుంది. 2027 ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో చేరాలంటే ప్రతి మ్యాచ్ ఇంపార్టెంటే. ఈ నేపథ్యంలో భారత్ నుంచి ఇద్దరు పేసర్లు బుమ్రా, మహ్మద్ షమీ అందుబాటులో ఉండాలని బోర్డు భావిస్తోంది. కుదిరితే ఐదు మ్యాచ్ ల్లోనూ వీరు బౌలింగ్ చేయాలన టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. ఇప్పటికే షమీ ఫిట్నెస్ పై ఎప్పటికప్పుడు మెడికల్ టీమ్ ఫోకస్ పెడుతుండగా, బుమ్రా పై కూడా ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని తెలుస్తోంది. అలాగే ఐపీఎల్ 2025లో వర్క్ లోడ్ విషయంలోనే ఆయా ఫ్రాంచైజీలతో బోర్డు సంప్రదింపులు జరిపే అవకాశం ఉంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో రెండు వారాల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్ తో , రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్ తో ముంబై ఇండియన్స్ ఆడనుంది. ఇక హైదరాబాద్ మ్యాచ్ కు సంబంధించి టికెట్ల అమ్మకాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

## దిల్లీపై గుజరాత్ ఘన విజయం

డబ్ల్యూపీఎల్-3లో గుజరాత్‌కు అదిరే విజయం. ఒత్తిడిలోనూ నిలిచిన ఆ జట్టు జోరు మీదున్న దిల్లీని 5 వికెట్ల తేడాతో ఓడించింది. శుక్రవారం మొదట దిల్లీ 5 వికెట్లకు 177 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్ లానింగ్ (92) సత్తా చాటింది. షెఫాలి వర్మ (40బీ 27 బంతుల్లో 3x4, 3x6) కూడా రాణించింది. మేఘన సింగ్ (3/35), డాటిన్ (2/37) ప్రత్యర్థికి కళ్లెం వేశారు. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హర్లీన్ డియోల్ (70)మెరుపులతో లక్ష్యాన్ని గుజరాత్ 19.3 ఓవర్లలో 5 వికెట్ల కోల్పోయి అందుకుంది. డాటిన్ (24) కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఛేదనలో గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ హేమలత (1)ను శిఖపాండే ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే పెవిలియన్ చేర్చింది. ఈ స్థితిలో హర్లీన్ డియోల్, బెత్ మూనీ (44) నిలిచారు. సమయోచితంగా ఆడిన ఈ జోడీ గుజరాత్ ఇన్నింగ్స్‌ను కుదుటపరిచింది. దీంతో పవర్‌ప్లే ఆఖరికి గుజరాత్ 38/1తో నిలిచింది. సమీకరణం (72 బంతుల్లో 126 పరుగులు) క్లిష్టంగా మారడంతో



తొమ్మిదో ఓవర్లో మూనీ రెండు.. హర్లీన్ ఒక ఫోర్ కొట్టడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. అయితే సాధించాల్సి రన్‌రేట్ మాత్రం అదుపులోకి రాలేదు. దీంతో మిన్ను మణి బౌలింగ్‌లో ఓ షాట్ కొట్టబోయి బెత్ మూనీ పెవిలియన్ చేరడంతో గుజరాత్ కష్టాలు ఇంకా పెరిగాయి. కానీ ఆష్లీ గార్డ్‌నర్ (22), హర్లీన్ దూకుడుగా ఆడి మళ్లీ జట్టును రేసులో నిలిపారు. గార్డ్‌నర్ ఔటయ్యాక వచ్చిన డాటిన్ మరింత చెలరేగింది. చివరి మూడు ఓవర్లలో 32 పరుగులు అవసరమైన స్థితిలో జొనాసెన్ వేసిన 18వ ఓవర్లో డాటిన్ రెండు ఫోర్లు, సిక్స్ బాదడంతో మ్యాచ్ గుజరాత్ చేతిలోకి వచ్చింది. అదే ఓవర్ చివరి రెండు బంతులకు డాటిన్, లిచ్‌ఫీల్డ్ (0) ఔటైనా, కష్వీ (9 నాటౌట్)తో కలిసి హర్లీన్ గుజరాత్‌ను విజయ తీరాలకు చేర్చింది. లానింగ్ మెరుపులు : అంతకుముందు దిల్లీ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ మెగ్ లానింగ్ ఆటే హైలైట్. షెఫాలి వర్మతో కలిసి లానింగ్.. దిల్లీకి మెరుపు ఆరంభాన్ని ఇచ్చింది. తొలి ఓవర్లో మూడు ఫోర్లతో లానింగ్ మొదలు పెట్టగా, రెండో ఓవర్లో షెఫాలీ రెండు ఫోర్లు, సిక్స్ బాది స్కోరు పెంచింది. 8 ఓవర్లకు 75/0తో దిల్లీ భారీ స్కోరుకు బాటలు వేసుకుంది. షెఫాలిని ఔట్ చేసిన మేఘన గుజరాత్‌కు బ్రేక్ ఇచ్చింది. దీంతో 83 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే 108/1తో బలంగానే ఉన్న దిల్లీ తర్వాత తడబడింది. జెస్ జొనాసెన్ (9), జెమీమా రోడ్రిగ్స్ (4), అనాబెల్ సదర్లాండ్ (14) నిలువలేకపోయారు. కానీ ఆఖరిదాకా జోరు కొనసాగించిన లానింగ్, దిల్లీకి మెరుగైన స్కోరు అందించింది. సెంచరీ చేసేలా కనిపించిన ఆమె.. ఇన్నింగ్స్‌లో మరో బంతి మిగిలుండగా ఔట్ అయింది.

# కోహ్లీ ఐపీఎల్ టైటిల్ గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నా



## దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్

దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్, భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున కోహ్లీ ఐపీఎల్ టైటిల్ గెలుచుకోవడం, అతని అద్భుతమైన కెరీర్‌కు సరైన ముగింపు అవుతుందని అభిప్రాయపడ్డాడు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి కోహ్లీ బెంగళూరు ఫ్రాంచైజీతో ఉన్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ముందు 140 మ్యాచ్‌లకు నాయకత్వం వహించాడు. మొత్తం 252 మ్యాచ్‌ల్లో అతను 8,004 పరుగులు సాధించాడు, ఇందులో 8 సెంచరీలు, 55 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 36 ఏళ్ల కోహ్లీ, ఇప్పటికీ ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్. శిఖర్ ధావన్ (6,769 పరుగులు) రెండో స్థానంలో ఉన్నాడు. కానీ 17 సీజన్లుగా ఆడినా ఒక్క ఐపీఎల్ ట్రోఫీ కూడా గెలవలేకపోయాడు. 2009, 2011, 2016లో రన్నరప్‌గా నిలిచింది. ఇప్పుడంటే కాకపోయినా, 2025 ఐపీఎల్ ప్రారంభానికి ముందు, కోహ్లీ టైటిల్ గెలిచే అవకాశముందనే ఆశలు ఉన్నాయి. దీనిపై డివిలియర్స్ స్పందిస్తూ, కోహ్లీ మ్యాచ్‌ను ఫినిష్ చేసే సామర్థ్యం ఉందని, ఈ సారి టైటిల్ గెలవాలని తాను కోరుకుంటున్నానని చెప్పాడు. కోహ్లీ స్ట్రైక్ రేట్‌పై విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ, డివిలియర్స్ మాత్రం అతని బ్యాటింగ్ విధానం సరైనదేనని చెప్పాడు. "కొన్నిసార్లు పరిస్థితుల ఆధారంగా కోహ్లీ నెమ్మదిగా ఆడాల్సి వస్తుంది. అయితే, అతనికి ఎదురుగా నమ్మదగిన బ్యాటర్ ఉంటే, అతను మరింత దూకుడుగా ఆడేందుకు అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నాడు. "విరాట్ స్ట్రైక్ రేట్‌ను హాస్యాస్పదంగా విమర్శించారు. కానీ అతను ఇన్నింగ్స్‌ను మోస్తూ, తగిన సమయంలో వేగాన్ని పెంచాడు. అదే అతని ప్రత్యేకత," అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఈసారి ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. 2025 ఐపీఎల్ మార్చి 22న ప్రారంభం అవుతుంది. తమ మొదటి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. రజత్ పాటిదార్ నాయకత్వంలోని ఈ జట్టులో కోహ్లీ, మరోసారి తన కెప్టెన్సీ నైపుణ్యాన్ని నిరూపించుకుంటాడా? లేదా ఈసారి టైటిల్ గెలిచి అభిమానుల ఆశలు తీర్చుతాడా? అన్నది ఉత్కంఠ కలిగించే అంశం.

**2025 కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టు:**
విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్, లియామ్ లివింగ్‌స్టోన్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, జోష్ హేజిల్‌వుడ్, రసిఖ్ సలాం దార్, సుయాష్ శర్మ, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, నువాన్ తుషార, మనోజ్ భండాగే, ల్యాం భండాగే, జాకబ్‌దు భండాగే, జాకబ్‌డు పత్తీల్ స్వస్తిక్ చిక్కారా, అభినందన్ సింగ్, మోహిత్ రాథీ.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కోసం కివీస్ వ్యూహాలు

## స్పిన్ మ్యాజిక్ తో భారత్ ను దెబ్బకొట్టే ప్రయత్నం



ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత స్పిన్నర్లు ఎలా అయితే సత్తా చాటుతున్నారో కివీస్ స్పిన్నర్లు కూడా అలాంటి ప్రదర్శనే చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లోనూ కివీస్.. స్పిన్ మ్యాజిక్ తో భారత్ ను దెబ్బ కొట్టాలని చూస్తోంది. దీంతో తుది పోరు... ఇరు జట్ల స్పిన్నర్ల మధ్య పోరులా మారింది. మార్చి 9న దుబాయ్ వేదికగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో.. ఈ ట్రోఫీలో కివీస్ స్పిన్నర్ల ప్రదర్శన ఎలా ఉంది, ఎలాంటి గణాంకాలు నమోదు చేశారు, గ్రూప్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో భారత్ జట్టు గెలిచినప్పటికీ.. ఒత్తిడిని బానే ఎదుర్కొంది. పైగా స్పిన్నర్ల అదిరే ప్రదర్శనతోనే రీసెంట్ గా భారత్ వేదికగా జరిగిన టెస్టు సిరీస్‌ను న్యూజిలాండ్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. అందుకే కివీస్ స్పిన్నర్లను ఈ ఫైనల్ మ్యాచ్ లో తేలిగ్గా తీసుకోలేం. వారిలో ఏక్ దమ్ ఫస్ట్ క్లాస్ స్పిన్నర్లు ఉన్నారు. ఫిలిప్స్, శాంట్నర్, బ్రాస్‌వెల్, ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర వంటి వారు ఉన్నారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఫిలిప్స్ మినహా మిగతా కివీస్ స్పిన్నర్లు అయితే ఓవర్‌కు ఐదులోపే పరుగులివ్వడం విశేషం. శాంట్నర్ కేవలం 4.85 ఎకానమీ రేట్‌తో 7 వికెట్లు తీశాడు. అతడు బంతిని విపరీతంగా తిప్పకపోయినప్పటికీ.. బ్యాటర్లకు చుక్కలు చూపిస్తాడు. అతడు ఫైనల్ లో భారత్ కు పెద్ద సవాలే విసురుతాడని పలువురు అంచనా వేస్తున్నారు. రచిన్ తో కలిసి భారత బ్యాటర్లకు ఇబ్బందులు సృష్టిస్తాడని భావిస్తున్నారు. బ్రాస్‌వెల్ ఆఫ్‌స్పిన్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ పాకిస్థాన్ పిచ్‌లపై మెరుగ్గా రాణించాడు. ప్రస్తుత టోర్నీలో ఇప్పటి వరకు 4.43 ఎకానమీతో 6 వికెట్లు తీశాడు. వరుస సెంచరీలు బాదుతోన్న ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర 4.63 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఫిలిప్స్ 7.14 ఎకానమీతో 2 వికెట్లు పడగొట్టాడు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మెగా మదర్ అంజనమ్మ, మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు ముచ్చట్లు

మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, అంజనమ్మ, మెగా సిస్టర్స్ విజయ దుర్గా, మాధవి ముచ్చట్లు పెట్టారు. మెగా బంధాన్ని, మహిళా సాధికారితను చాటి చెప్పేలా చిరంజీవి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో అంజనమ్మ తన పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు. పిల్లల్ని క్రమశిక్షణతో పెంచిన తీరు, ఉమ్మడి కుటుంబ విలువల్ని పంచడం గురించి అంజనమ్మ ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఇక అంజనమ్మ గురించి మెగా సిస్టర్స్ విజయ దుర్గ, మాధవి చెప్పిన విషయాలు, ఉమెన్స్ డే సందర్భంగా మెగా మహిళా కుటుంబం చెప్పిన ఆసక్తికర సంగతులు ఏంటో చూద్దాం.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. 'ఉమ్మడి కుటుంబం, ప్రేమ, ఆప్యాయత, ఈ విలువలు అన్నీ కూడా తమకు అమ్మానాన్నల నుంచే సంక్రమించాయి. మా నాన్నకు చాలీ చాలని జీతం వచ్చినా కూడా.. ఆ డబ్బుతోనే మా ఫ్యామిలీని పోషించారు. అమ్మ సైడ్ ఫ్యామిలీని కూడా చూసుకున్నారు. అమ్మ సైతం మా నాన్న గారి ఫ్యామిలీని ఎంతో చక్కగా చూసుకునేవారు. అలా అప్పటి నుంచే మాకు ఉమ్మడి కుటుంబం, బంధాలు, ఆప్యాయతలు, ప్రేమలు అనేవి తెలిసి వచ్చాయి. అందుకే మేం ఇప్పటికీ కలిసి కట్టుగా ఉంటాం. మేం ప్రేమ, ఆప్యాయతలు, బంధాల విషయంలో అందరి కంటే ధనికులం. ఒక్కో సారి డబ్బు అన్ని సమస్యల్ని తీర్చలేకపోవచ్చు. కానీ ఓ భుజం తోడుగా ఉంటే వచ్చే ధైర్యం, భరోసా వేరేలా ఉంటుంది. మా కుటుంబంలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా.. మిగిలిన వారంతా వచ్చి కాపాడుకుంటాం. ఎప్పుడూ అందరూ కలిసి మెలిసి ఉండాలి, ప్రేమతో ఉండాలి అనే మా అమ్మ చిన్నతనం నుంచి నేర్పారు. మా అమ్మ చుట్టూ ఎప్పుడూ ఓ పాజిటివిటీ ఉంటుంది.

ఎవరికైనా సరే మా ఫ్యామిలీలో ఏ కష్టం వచ్చినా, కాస్త బాధల్లో ఉన్నా కూడా అమ్మే అందరికీ ధైర్యాన్ని ఇస్తారు. అందరికీ నైతికంగా భరోసానిస్తారు. చిన్నప్పుడు నేను ఎక్కువగా అమ్మతో పాటే ఉండేవాడిని. అమ్మకు సాయంగా అన్ని పనుల్లో తోడుండేవాడిని. నాగబాబు అసలు ఇంట్లో పనులు చేసే వాడు కాదు. ఇక కళ్యాణ్ బాబు అంటే అమ్మకి కాస్త ఎక్కువ ఇష్టం. రాజకీయ నిరసనలు చేసి బాగా కష్టపడుతున్నాడు.. బిడ్డ ఇబ్బంది పడుతున్నాడు అని చెప్పి ఇంటికి వచ్చినప్పుడు రకరకాల వంటకాలు వండి పెడుతుంటారు. కళ్యాణ్ బాబు ఎక్కడున్నాడో ఇంట్లో ఎవ్వరికీ తెలిసినా తెలియకపోయినా అమ్మకి మాత్రం తెలిసిపోతుంది. నా నిర్ణయానికి అమ్మానాన్నలు ఎంతో గౌరవాన్ని ఇస్తుండేవారు. ఏ నిర్ణయం తీసుకున్నా కాస్త జాగ్రత్తగా ఆలోచించి తీసుకో అని మాత్రమే చెప్పేవారు. అలా పిల్లలకు తల్లిదండ్రులు స్వేచ్ఛ ఇవ్వడం చాలా ప్రధానం. మా అమ్మానాన్నలు నాపై నమ్మకం పెట్టుకున్నారు. ఆ



నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను కూడా చాలా కష్టపడ్డాను. ఈ రోజు ఈ స్థాయికి వచ్చాను. ఈ రోజుకీ మేం ఇలా ఉన్నామంటే మా అమ్మ గారే కారణం'అని అన్నారు.

నాగబాబు మాట్లాడుతూ .. 'చిన్నతనంలో నేను ఎక్కువగా పని చేసేవాడిని కాదు. అన్ని పనులు అన్నయ్యే చేసేవారు. నాకు చెప్పిన పనుల్ని కూడా అన్నయ్యకే ఇచ్చేవాడిని. అలా అప్పుడప్పుడు అన్నయ్య చేతిలో నాకు దెబ్బలు కూడా పడ్డాయి (నవ్వుతూ). చిన్నప్పుడు మా తమ్ముడు కళ్యాణ్ బాబు చాలా వీక్‌గా ఉండేవాడు. అందుకే మా అమ్మ కళ్యాణ్ బాబు మీద ఎక్కువ కేరింగ్‌గా ఉండేవారు. ఇప్పటికీ కళ్యాణ్ బాబు వస్తున్నాడంటే ఇష్టమైన వంటకాలన్నీ వడ్డిస్తుంటారు. తిండి విషయంలో అన్నయ్య ఏం పెట్టినా సైలెంట్‌గా తినేసేవారు. కానీ నేను మాత్రం ఇంట్లో అల్లరి చేసేవాడిని. కళ్యాణ్ బాబు అయితే నచ్చితే తింటాడు లేదంటే సైలెంట్‌గా వెళ్లిపోతాడు. సైలెంట్‌గానే నిరసన తెలిపేవాడు. మా అమ్మని హగ్ చేసుకుంటే నాకున్న బాధలన్నీ మాయం అవుతాయి. శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమాలో ఉన్నట్టుగా.. మా అమ్మ దగ్గర ఆ శక్తి ఉంటుంది. మా అమ్మని హగ్ చేసుకుంటే నాకు ఎనలేని ఎనర్జీ వస్తుంది' అని అన్నారు.

అంజనమ్మ మాట్లాడుతూ .. 'మా శంకర్ బాబు చిన్నతనం నుంచి ఎక్కువగా కష్టపడ్డాడు. చిన్నప్పుడు అంతా నాతోనే ఉండేవాడు. నాకు పనుల్లో సాయం చేస్తుండేవాడు. ఇంటా, బయట పనులు చేసేవాడు. అందరూ కలిసి ఉండాలి.. అందరితో ప్రేమగా ఉండాలి.. ఉమ్మడి కుటుంబంగానే ఉండాలి అని నా పిల్లలకు నేర్పించాను. కానీ ఇప్పుడు అంతగా ప్రేమలు కనిపించడం లేదు. ఉమ్మడి కుటుంబాలు కూడా కనిపించడం లేదు. అందరూ కలిసి మెలిసి ప్రేమతో ఉండాలి' అని అన్నారు.

విజయదుర్గ మాట్లాడుతూ .. 'మా అమ్మ ఎప్పుడూ కూడా మమ్మల్ని స్వతంత్ర భావాలతోనే పెంచారు. ఎప్పుడూ ఎవరి మీదా ఆధారపడకూడదు. నీ కాళ్ల మీద నువ్వు నిలబడాలి.. సొంతంగా ఎదగాలి.. సొంతగా నిలబడాలి అని చెబుతూ ఉండేవారు. ఇప్పటికీ నాకు మా అమ్మ చెప్పిన మా మాటలు గుర్తుకు వస్తాయి. ఆ మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తాయి. అందుకే నాకు ఎన్ని సమస్యలు వచ్చినా ఒంటరిగా పోరాడేందుకు ప్రయత్నిస్తాను. ఈ ధైర్యాన్ని నాకు మా అమ్మే ఇచ్చారు' అని అన్నారు.

మాధవి మాట్లాడుతూ .. 'మా అమ్మ నాకు ఎప్పుడూ సపోర్టివ్‌గా ఉంటారు. కొన్ని సందర్భాల్లో నేను ఒంటరిని అయిపోయానే అని బాధపడుతూ ఉన్నాను. ఆ టైంలో మా అమ్మ నా వద్దకు వచ్చి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. ఎవ్వరు ఏమన్నా.. ఏం జరిగినా.. ఈ అమ్మ నీ వెంటే ఉంటుంది.. నీకు సపోర్ట్‌గా నిలుస్తుంది అని చేయి పట్టుకుని ధైర్యాన్ని ఇచ్చారు. మా అమ్మ నాకు ఎప్పుడూ అండగా ఉంటారు' అని అన్నారు.

## ఇండియన్ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఏఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించిన మ్యాజికల్ ఎంటర్‌టైనర్ సినిమా 'టుక్ టుక్'

అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నేటి మన సినిమాలు హాలీవుడ్ సినిమాలతో పోటీపడుతున్నాయి. ప్రేక్షకులు కంటెంట్‌తో పాటు తమను అబ్బురపరిచే సాంకేతిక పరిజ్ఞానం వైపు కూడా మొగ్గు చూపుతున్నారు. అందుకే మన దర్శక నిర్మాతలు ఎప్పటికప్పుడూ కొత్త సాంకేతిక పరిజ్ఞానంను మన సినిమాల్లో వాడుతుంటారు. తాజా ఇలాంటి ఓ సరికొత్త ప్రయోగం చేసింది టుక్ టుక్ చిత్ర టీమ్. తొలిసారిగా ఇండియన్ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో సినిమాకు సంబంధించిన ఓ పాటను చిత్రీకరించారు. ఇది ఇండియన్ సినిమాలోనే తొలిసారి. 'ఏలా అల తీపికోరే పూలతోట' అనే కొనసాగే ఈపాట విజులవ్స్ ఏఐ టెక్నాలజీతో ఎంతో అందంగా, స్టనింగ్ విజువల్స్ బ్యూటీఫుల్‌గా జనరేట్ చేశారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ సాహిత్యం అందించిన పాటకు సంగీత దర్శకుడు సంతు ఓంకార్ స్వరాలు అందించారు. ఏఐ ఈ పాటను బ్యూటిఫుల్‌గా పిక్చరైజ్ చేసింది. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపు కుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దర్శకుడు మాట్లాడుతూ 'ఏ ఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ ఈ పాటను ఎంజాయ్ చేస్తారు. ఇలాంటి టెక్నాలజీని సినిమాల్లో తొలిసారిగా మా సినిమాకు వాడటం గర్వంగా ఉంది. సినిమా కూడా ఓ న్యూకాన్సెప్ట్‌లో ఉంటుంది. ఫాంటసీతో పాటు కొన్ని మ్యాజికల్ ఎలిమెంట్స్ చిత్రంలో ఉంటాయి. అవి ఆడియన్స్‌కు థ్రిల్లను కలిగిస్తాయి. ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు నిర్మాత మాట్లాడుతూ ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి' ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది.' ఫస్ట్ హాఫ్ ముగ్గురు యువకుల ఎంటర్‌టైన్ ఉంటే సెకండాఫ్‌లో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది. సాధారణంగా పెద్ద సినిమాల్లో ఫాంటసీ అంశాలు ఉంటాయి. ఈ సినిమాలో ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. మార్చి 21న అందరూ థియేటర్‌లో ఎంటర్‌టైన్ అవ్వొచ్చు. టైమ్‌కు, మనీకి వాల్యూ ఇచ్చే సినిమా ఇది' అన్నారు.అన్నారు. .



## ఇంత మంచి సినిమా నాకు ఇచ్చిన డైరెక్టర్, నానికి థాంక్యూ సో మచ్

యాక్టర్ రోహిణి మాట్లాడుతూ....వాల్ పోస్టర్ సినిమా జర్నీలో ఒక పార్ట్ అవడం



చాలా ఆనందంగా ఉంది. నాని గారు ఒక సినిమా సెలెక్ట్ చేశారంటే అందరికీ ఒక నమ్మకం ఉంటుంది. ప్రేక్షకుల సమయాన్ని విలువైన సమయంగా మార్చడానికి ఆయన ఎప్పుడు ప్రయత్ని స్తుంటారు. ఇది చాలా మంచి సినిమా. చాలా ఎంగేజ్ చేస్తుంది. స్క్రీన్ ప్లే చాలా అద్భుతంగా ఉంటుంది. ఇందులో నా క్యారెక్టర్ అందరూ రిలేట్ చేసుకునేలా వుంటుంది. నటిగా చాలా సంతోషాన్ని ఇచ్చింది సినిమా ఇది. అందరికీ థాంక్ యూ. కచ్చితంగా వాల్ పోస్టర్ సినిమా లో ఇది మరో బ్లాక్ బస్టర్ అవుతుంది'అన్నారు.

లిరిక్ రైటర్ పూర్ణాచారి మాట్లాడుతూ.... ఈ సినిమాలో నేను రాసిన పాట కోటి హృదయాన్ని తాకబోతోంది. డైరెక్టర్ గారు వాటిని ప్రేమించి ఈ పాటను రాయించారు. నన్ను నమ్మి ఈపాటి ఇచ్చినందుకు థాంక్యూ. విజయ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నాని గారితో అసోసియేట్ అయి వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు ఓ అద్భుతమైన అనుభూతిని ఇవ్వబో తోంది'అన్నారు.

యాక్టర్ శ్రీనివాస్ భోగి రెడ్డి మాట్లాడుతూ.. వాల్ పోస్టర్ సినిమాలో ఇది నాకు సెకండ్ ప్రాజెక్ట్. ఫస్ట్ మీట్ క్యూట్ చేశాను. నాని గారు ప్రొడక్షన్లో పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమాల్లో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. జడ్జి పాత్రకి ఆడిషన్ ఏముంటుంది అనుకున్నాను కానీ ఆ పాత్ర చేసిన తర్వాత తెలిసింది ఎందుకు ఆడిషన్ కి రమ్మన్నారో. ఈ క్యారెక్టర్ కి ఎంపిక చేసిన దర్శక నిర్మాతలకి థాంక్యూ. మార్చి 14న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఆడియన్స్ అందరూ థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

యాక్టర్ సురభి ప్రభావతి మాట్లాడుతూ.. నాని గారితో మూడు సినిమాలు చేశాను. ఈ మూడు సినిమాలు కూడా నాకు చాలా మంచి పేరు తీసుకొచ్చాయి. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి థాంక్ యూ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఇంత నమ్మకంగా మాకు ఈ క్యారెక్టర్ ఇచ్చిన దర్శక నిర్మాతలకి థాంక్యూ'అన్నారు

యాక్టర్ శివాజీ మాట్లాడుతూ.. నేను 13 ఏళ్ల తర్వాత చేసిన సినిమా ఇది. వెండితెర మీద నాకు మళ్ళీ అవకాశం ఇచ్చిన నాని గారికి థాంక్యూ. చాలా సినిమా అవకాశాలు వచ్చాయి కానీ అన్నిట్లో నాకు నచ్చింది ఈ సినిమాలో చేసిన మంగపతి క్యారెక్టర్. ఫ్యామిలీ, ఎమోషన్ లేకుండా ఏ సినిమా కూడా సక్సెస్ అవ్వలేదు. ఈ సినిమాలో ఆ ఎమోషన్ ఉంది. ఆడపిల్ల ఉన్న ప్రతి ఇంట్లో మంగపతి క్యారెక్టర్ ఉంటుంది. ఈ క్యారెక్టర్ నాకు చాలా పెద్ద పేరు తీసుకురాబోతుందని బలంగా నమ్ముతున్నాను. ఇందులో ప్రతి క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. చాలా మంచి సినిమా ఇది. దర్శికి ఒక యూనిట్ స్టైల్ ఉంది. ఇందులో చేసిన ప్రతి ఒక్కరు చాలా అద్భుతంగా నటించారు. డాక్టర్ గారు చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు. నాని గారికి కృతజ్ఞతలు తెలుపు తున్నాను. ఆయన నుంచి ఎంతోమంది కొత్త దర్శకులు రావాలని, వారి బ్యానర్ నుంచి మరెన్నో గొప్ప సినిమాలు రావాలని కోరుకుంటున్నాను'అన్నారు. మూవీ యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

## జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.



## ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్

సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.

## "దిల్ రూబా" సినిమాలో సరికొత్త ప్రేమ కథను చూస్తారు



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు విశ్వకరుణ్

– మా స్వస్థలం తాడేపల్లిగూడెం, భీమవరంలో చదువుకున్నాను. చిన్నప్పటి నుంచి సినిమాల మీద ఆసక్తి ఉండేది. థియేటర్స్ లో మూవీస్ రెగ్యులర్ గా చూస్తుండేవాడిని. అలాగే పుస్తకాలు చదవడం చాలా ఇంట్రెస్ట్. నేను తెరపై చూసిన స్టార్స్, సినిమాలు నన్ను ప్రభావితం చేశాయి. అలా సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేశాను. స్నేహితుడి ద్వారా నలదమయంతి అనే మూవీకి రైటింగ్ సైడ్ వర్క్ చేశాను. ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఆ తర్వాత విజయేంద్రప్రసాద్ గారు రాసిన జాగ్వార్ మూవీకి వర్క్ చేశా. అలాగే దిల్ రాజు గారి బ్యానర్ లో రైటింగ్ డిపార్ట్ మెంట్ లో పనిచేశాను. ఇలా జర్నీ సాగుతుండగా..ఓ రోజు కిరణ్ అబ్బవరం గారికి ఓ కథ చెప్పి కథ వరకు ఇచ్చేదామని వెళ్లాను. ఆయన కథ విని నచ్చలేదు గానీ నువ్వు కథ చెప్పిన విధానం బాగుంది. మరో మంచి సబ్జెక్ట్ ట్రై చేయి అన్నారు. అలా కొంతకాలం తర్వాత దిల్ రూబా కథను వినిపించా. కిరణ్ గారు వెంటనే మనం ఈ మూవీ చేస్తున్నాం బ్రదర్ అని అన్నారు. అలా దిల్ రూబా మూవీ సెట్స్ మీదకు వెళ్లింది.

– కిరణ్ అబ్బవరం దిల్ రూబా మూవీకి ఇచ్చిన సపోర్ట్ ను మర్చిపోలేను. దర్శకుడిగా నేనే అన్ని క్రాఫ్టులు చూసుకోవాల్సిన టెన్షన్ ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో టైమ్ తీసుకో బ్రదర్..బాగా మూవీ చేయి అని ఎంకరేజ్ చేశారు. కిరణ్ గారు దర్శకత్వంలో ఇన్వాల్వ్ అవుతారనేది తప్పు. నా వర్క్ లో ఎప్పుడూ ఇన్వాల్వ్ కాలేదు. అయితే కెరీర్ లో ఎదురుదెబ్బలు తిన్న ఎవరికైనా మంచి మూవీ చేయాలనే భయం ఉంటుంది. అందుకే ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుంటాం. కిరణ్ గారు చేసేది అదే. క మూవీ సక్సెస్ తర్వాత మరింత గ్రాండియర్ గా దిల్ రూబాను తీసుకురావాలని అనుకున్నాం ఆ క్రమంలో కొన్నిమార్పులు చేశాం గానీ మూలకథలో ఎలాంటి ఛేంజెస్ చేయలేదు.

– వెస్ట్రన్ కల్చర్ నుంచి మనం సారీ, థ్యాంక్స్ మాటలు చాలా త్వరగా అలవాటు చేసుకున్నాం. తెలుగులో క్షమించమని అడగలేము గానీ సారీ మాత్రం ఈజీగా చెప్పేస్తాం. తన తప్పు లేనప్పుడు సారీ ఎందుకు చెప్పాలనుకుంటాడు హీరో. ఇలాంటి వ్యక్తిత్వం వల్ల తనతో ఉన్నవారికి ఇబ్బంది ఉండొచ్చు. దిల్ రూబాలో కిరణ్ గారు చేసిన సిద్ధు క్యారెక్టర్ కూడా తన వ్యక్తిత్వం విషయంలో కాంప్రమైజ్ కాడు. క్యారెక్టర్ ను నమ్ముకుంటాడు. దాని వల్ల అతని లైఫ్ లో ఇబ్బందులు వస్తాయి.

– ప్రేమించిన అమ్మాయితో విడిపోయిన తర్వాత ఆ లవర్ ను శత్రువులా చూస్తుంటారు. కానీ ప్రేమ కంటే ముందు వారి మధ్య ఉండేది స్నేహమే. అదే స్నేహాన్ని విడిపోయిన తర్వాత కూడా పంచవచ్చు. బాగున్నావా అని ఫోన్ చేసి మన ఎక్స్ లవర్ ను అడగటంలో తప్పులేదు. దిల్ రూబా కథలో ఇలాంటి ఎలిమెంట్స్ ఉంటాయి. ఇటీవల వచ్చిన డ్రాగన్ మూవీకి మా దిల్ రూబాకు సంబంధం లేదు. మా మూవీ ట్రీట్ మెంట్ వేరుగా ఉంటుంది. ప్రేమ కథలన్నీ ఒకటే మనం వాటిని తెరపై చూపించే విధానమే కొత్తగా ఉండాలి. అలాంటి కొత్త తరహా ప్రేమ కథను దిల్ రూబాలో చూస్తారు.

– సంగీత దర్శకుడు సామ్ సీఎస్ గారు ఎంతో బిజీగా ఉంటారు. అయినా నాలాంటి కొత్త దర్శకుడు కథ చెబుతానని వెళ్తే టైమ్ ఇస్తారు. ఈ సినిమాలోని పాటలకు సందర్భం చెప్పామంతే ఆయన బ్యూటిఫుల్ సాంగ్స్ ఇచ్చారు. బీజీఎం మా మూవీకి ఆకర్షణగా నిలుస్తుంది. భాస్కరభట్ల గారిని గురువు గారు అని పిలుస్తా. ఆయన మా మూవీకి మంచి లిరిక్స్ ఇచ్చారు. అర్జెంట్ లిరిక్స్ కావాల్సిన వచ్చినప్పుడు నేనూ ఓ పాట రాశా. మనం చూసిన మనషులు, సందర్భాలే ఏ కథకైనా స్ఫూర్తినిస్తాయి. దిల్ రూబా టైటిల్ వినగానే క్యాచీగా ఉంది. టైటిల్ లో ఒక మంచి సౌండ్ ఉంది అనిపించింది.

– క మూవీ కంటే ముందే దిల్ రూబా మొదలైంది. అయితే ఇందులో ఇతర భాషలకు చెందిన ప్యాడింగ్ ఆర్టిస్టులు ఉన్నారు. వాళ్లు బిజీగా ఉండటం వల్ల మా షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఇద్దరు హీరోయిన్స్ రుక్సర్, క్యాతీ డేవిసన్ కు మంచి రోల్స్ ఉన్నాయి. వారి పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంది. మొదట వైజాగ్ బ్యాక్ డ్రాప్ లో దిల్ రూబా చేయాలని అనుకున్నాం అయితే మంగుళూరులో బ్యూటిఫుల్ లొకేషన్స్ ఉన్నాయని తెలిసి అక్కడ షూట్ చేశాం. నేను రైటర్ ను కాబట్టి పర్ఫెక్ట్ గా స్క్రిప్ట్ చేసి నెక్స్ట్ మూవీకి రెడీ అవ్వాలని అనుకుంటున్నాను. దిల్ రూబా ఈ నెల 14న రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత కొత్త మూవీకి సన్నద్ధమవుతా.

## ఘనంగా పాడేరు 12వ మైలు టీజర్ లాంచ్ కార్యక్రమం !!!

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి అయ్యాయి, ప్రేక్షకులు ఎంటర్టైన్ అయ్యే అనేక అంశాలతో దర్శకుడు ఎన్. కె ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్ర టీజర్ రిలీజ్ కార్యక్రమంలో



ఘనంగా జరిగింది, ఈ ప్రోగ్రామ్ లో చిత్ర యూనిట్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సత్యం రాజేష్ మాట్లాడుతూ... డైరెక్టర్ ఎన్.కె గారు సినిమాను బాగా డీల్ చేశారు, సినిమాను ఎక్కడా గ్యాప్ లేకుండా నిరంతరం కృషి చేస్తూ అందంగా తీర్చి దిద్దారు. నిర్మాత త్రినాధ్ గారు సినిమాను మంచి ప్రొడక్షన్ వాల్యూస్ తో తీశారు, సుహాన తెలుగు రానప్పటికీ బాగా నటించింది. పాడేరు 12వ మైలు సినిమాలో నేను శ్రవణ్, ప్రభాకర్ గుర్తిండిపోయే రోల్స్ చేశాం, త్వరలో ఈ సినిమా మీ ముందుకు రాబోతోంది, మంచి సినిమా కోసం అందరం ఎదురు చూద్దాం అన్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756